ప్రభాత
సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 మంగళవారం 14 అక్టోబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

### అమెరికా అప్పులు తీర్చుకునేందుకే.. బంగారం ధరను అంతగా పెంచేస్తుందా!

ప్రపంచ మార్కెట్‌లో ఇటీవల బంగారం ధర అనూహ్యంగా పెరిగిపోయింది. ఇలా రికార్డు స్థాయిలో పెరగడం ఒక అడ్డంకి ప్రణాళికా లేదా అమెరికా రుణ సంక్షోభాన్ని అధిగమిం చడానికి ఒక రహస్య నాటకమా అన్న షాడో థియరీ ప్రచారంలో ఉంది.ప్రస్తుత మార్కెట్ ధరతో లెక్క కడితే అమెరికాలో బంగారం పుస్తక విలువ 11 బిలియన్ డాలర్ల నుంచి ఒక ట్రిలియన్ డాలర్‌కు పెరుగుతుంది. ఈ పెరుగుదలతో అమెరికా సులభంగా తన అప్పులు తీర్చేయవచ్చు.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news


# సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ



- విద్యార్థులకు అందే సేవలకు యాప్‌లు
- వసతి గృహాల నిర్వహణకు రూ.60 కోట్లు
- విద్యార్థులు, ఉద్యోగులకు బయోమెట్రిక్
- ఉన్నతాధికారులతో సమీక్షలో సీఎం రేవంత్

హైదరాబాద్

సంక్షేమ శాఖల వసతి గృహాల్లో అత్యవసర పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.60 కోట్లు కేటాయించింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వసతి గృహాల్లో డైట్ చార్జీలు, తాత్కాలిక సిబ్బంది జీతాల విడుదల, మోటార్ల మరమ్మతులు, ఇతర అత్యవసర పనులకు వినియోగించుకునేందుకు గాను ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి ఈ నిధులు సమకూర్చింది. హాస్టళ్లకు కేటాయించిన ఈ నిధులకు సంబంధించిన చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం ఆయా శాఖల సీనియర్ అధికారులకు అందజేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలు, విద్యా సంస్థలపై సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది ముఖ గుర్తింపున (ఫేషియల్ రికగ్నిషన్)కు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పూర్తి స్థాయి సమాచారం తోపాటు జవాబుదారీతనం ఉండాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను తెలుసుకునేందుకు యాప్‌ను ఉపయోగించాలని సూచించారు. సరైన పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టల్ విద్యార్థులకు అందించే యూనిఫాంలు, పుస్తకాలు సకాలంలో సక్రమంగా అందేలా సీనియర్ అధికారులు చూసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. హాస్టళ్లలోని సౌకర్యాలు, వాటి నిర్వహణపై పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు డాష్‌బోర్డ్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలలు, - మిగతా2లో



## సుప్రీంలో సానుకూల తీర్పు ఆశిస్తున్నాం

**42% రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలకు..**
**మంత్రుల మధ్య విభేదాలు చిన్న సమస్య**
**టీపీసీసీ చీఫ్ మహేశ్.. ఖర్గేకు పరామర్శ**

న్యూఢిల్లీ/హైదరాబాద్

ఎట్టి పరిస్థితుల్లోనూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థలకు వెళ్లాలనే సంకల్పంతో ఉన్నామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. హైకోర్టు నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేసే విషయంలో ఇప్పటికే సీనియర్ న్యాయవాదులతో చర్చించామని చెప్పారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, ఒకటికి రెండు సార్లు అన్నీ సరిచూసుకున్నాకే సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తామని, న్యాయ నిపుణులు మరోసారి అన్నింటిని - మిగతా2లో

## ప్రపంచానికి మరింత మంది ట్రంప్‌లు కావాలి



- ఇజ్రాయెల్ కనేసేట్ స్టాండింగ్ ఓవేషన్
- వచ్చే ఏడాది ఆయన పేరును నోబెల్ శాంతి బహుమతికి ప్రతిపాదిస్తా
- బందీల విడుదలకు కృషి చేసిన ట్రంప్‌ను యూదు ప్రజలు వేల సంవత్సరాల పాటు గుర్తుంచుకుంటారు
- శాంతి స్థాపన కోసం ఆయన చేస్తున్నంతగా ఎవరూ చేయడం లేదు

6



## నిండా ముంచిన వాన

- వర్ష బీభత్సానికి నీట మునిగిన వరి, పత్తి చేలు
- పలుచోట్ల తడిసిన ధాన్యం, మక్కలు
- వరంగల్, యాదాద్రి, భద్రాద్రి జిల్లాల్లో రైతన్న కడగండ్లు

వరంగల్/భద్రాద్రి కొత్తగూడెం/చౌటుప్పల్

ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు యాదాద్రి, భద్రాద్రి జిల్లాల్లో ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు భారీ వర్షం బీభత్సం సృష్టించింది. దీంతో పంటలు నీటమునిగాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని జనగామ, ఎనుమాముల మార్కెట్ యార్డుల్లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న వేలాది బస్తాల ధాన్యం తడిసిపోయింది. ములుగు జిల్లా వెంకటాపురం(కె) మండలంలో మిర్చితోటల్లోకి వర్షం నీరు చేరింది. నెక్కొండ మండలం - మిగతా2లో

# కాంగ్రెస్‌ను ఓడిస్తేనే ప్రజలకు గ్యారంటీలు



- జూబ్లీహిల్స్‌లో బుల్డోజర్ పాలనకు, కారు సంక్షేమానికి పోటీ
- పేదల ఇళ్లు కూల్చి రోడ్డున పడేసిన రేవంత్ సర్కార్: కేటీఆర్
- లేదంటే ఏమీ చేయకున్నా గెలిపించారని సీఎం అనుకుంటారు
- మాగంటి సునీత గెలుపు ఖాయం: మాజీ మంత్రి హరీశ్‌రావు
- హైదరాబాద్ నగరాన్ని 'హైడ్రా'బాద్‌గా మార్చి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అభివృద్ధిని దెబ్బతీసింది

రహమత్‌నగర్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రధానంగా పోటీ పేదల ఇళ్లపైకి బుల్డోజర్లు నడిపించే కాంగ్రెస్ పార్టీకి, ప్రజల మేలు కాంక్షించే కారు పార్టీకి మధ్యే ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు. ప్రజల సంక్షేమం కోసం పాటుపడే బీఆర్ఎస్ కావాలో, హైడ్రా పేరుతో సామాన్య ప్రజల ఇళ్లను కూల్చేయడమే ఎజెండాగా పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలని సూచించారు. ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలకు సెగ తగిలేలా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటర్లు తీర్పు ఇవ్వాలని కోరారు. రహమత్‌నగర్ డివిజన్ క్వారీ మైదానంలో సోమవారం ఏర్పాటుచేసిన నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని - మిగతా2లో



## భూటాన్ వల్లే బెంగాల్‌లో వరదలు.. పరిహారం చెల్లించాలి

- "భూటాన్ నుంచి ముంచుకొచ్చిన నదీ జలాల కారణంగానే మాకు నష్టం జరిగింది
- రాష్ట్ర ప్రభుత్వమే అన్ని సహాయక, పునరావాస చర్యలు చేపడుతోంది
- ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

## 90 రోజుల్లో పనులయ్యేలా ప్రణాళికలు

- మేడారం అభివృద్ధిపై మంత్రి పొంగులేటి
- గత ప్రభుత్వాలు జాతర సందర్భాల్లో మాత్రమే నిధులు కేటాయించేవి
- తాత్కాలిక పనులతో ప్రజాధనం వృథా అయ్యేది
- గిరిజన సంస్కృతి, ఆచారాల ప్రకారమే పనులు చేపడతాం
- రోడ్ల విస్తరణలో స్థానికుల నివాస గృహాలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతున్నాం
- రూ.60-70 కోట్ల పనుల టెండర్ల కోసం తాను తాపత్రయపడనని స్పష్టీకరణ



వరంగల్

మేడారంలో సమ్మక్క-సారలమ్మ గద్దెల ప్రాంగణం విస్తరణ, జాతర ఏర్పాట్ల పనులను 90 రోజుల్లో పూర్తిచేసేలా ప్రణాళికలు రూపొందించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క, ఎంపీ బలరాంనాయక్‌తో కలిసి సోమవారం ఆయన మేడారంలో పర్యటించారు. గద్దెల ప్రాంగణం వద్ద చేపట్టే పనులను పరిశీలించి ఇంజినీర్లకు సూచనలు చేశారు. తర్వాత అధికారులతో సమీక్ష నిర్వహించారు. - మిగతా2లో



6

## గుజరాత్‌లో ఆర్థిక పారదర్శకత సున్నా

- ఏండ్లకేండ్లుగా ఆడిట్ అనేదే ఎరుగని 8 మునిసిపాలిటీలు
- రూ. 2 లక్షల కోట్ల నిధుల ఖర్చు లెక్కలపై కొరవడిన స్పష్టత
- సమాచార హక్కు చట్టం ద్వారా పలు విషయాలు వెలుగులోకి
- గుజరాత్ రోల్ మాడల్ కాదు.. లూట్ మాడల్: నెటిజన్ల ఫైర్

# రాష్ట్రస్థాయి యోగాలో రోజ్ బడ్స్ విద్యార్థుల ప్రతిభ

**6 బంగారు,10 వెండి పథకాలు కైవసం...**
**యోగతో పరిపూర్ణ ఆరోగ్యం సొంతం...**
**ప్రధానోపాధ్యాయురాలు బేగం జానీ**

**చౌటుప్పల్.అక్టోబర్ 13. ప్రభాత సూర్య :** యోగా సాధన ద్వారా ఆరోగ్యంతో పాటు ప్రతి ఒక్కరిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని రోజ్ బడ్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బేగంజాని అన్నారు. హైదరాబాదులోని భాష్యం బ్లూమ్స్ పాఠశాలలో ఆదియోగి పరమేశ్వర యోగ ఫౌండేషన్, యోగా థేరపిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 12 ఆదివారం నిర్వహించిన 4వ రాష్ట్ర స్థాయి యోగ పోటీలలో తమ రోజ్ బడ్స్ పాఠశాల విద్యార్థులు పాల్గొని 6 బంగారు పథకాలు, 10 వెండి పథకాలు సాధించి యోగాలో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బేగంజానీ తెలిపారు. బంగారు పతకాలు సాధించిన వారిలో ఎం అఖిల్, పి అన్విక్షా,యం రాకేష్, యల్ లితిక్ ప్రియన్,జి ఉమేష్, బి సాత్విక్ లు, వెండి పతకాలు సాధించిన వారిలో ఎస్.కె ఆహిల్, ఎండి సోహేల్, ఎం. శివమణి, ఐ. శివమణి, ఎస్.కె షైబాజ్, రక్షిత్, బి దీపక్ చంద్రా,డి విశాల్,యం హర్షవర్ధన్ సాయి, పి రేష్మా లు పథకాలు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు పథకాలను, ప్రశంస పత్రాలను తమ చేతుల మీదుగా అందజేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... యోగా సాధన చేయడం వల్ల విద్యార్థులు శారీరక, మానసిక ఆరోగ్య మెరుగుపరచుకొని, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంచుకొని ఉత్తమ ప్రతిభ కనబరచగలరన్నారు. శారీరక బలంతో పాటు ఒత్తిడిని తగ్గించి భావోద్వేగాలను నియంత్రించుకోవడానికి యోగా సహాయపడుతుందని విద్యార్థులకు తెలిపారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ నసీర్ బాబా మాట్లాడుతూ... యోగ, శ్వాస పద్ధతులు మనసును ప్రశాంతంగా ఉంచి, మానసిక ఒత్తిడిని తగ్గించి విద్యార్థులు పరీక్షలను ఏకాగ్రతతో రాయటానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు నిరంతర యోగ సాధన చేయడం వల్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి,



అభ్యసన సామర్థ్యం పెరుగుతాయని సూచించారు. విద్యార్థులు యోగ పోటీలలో పాల్గొని పథకాలు సాధించడానికి కృషిచేసిన యోగ అభ్యాసకురాలు ఎన్ సరితను ప్రత్యేకంగా వారు అభినందించారు. విద్యార్థుల విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు తక్షణ చర్యలు ప్రారంభించండి

**టెండర్ ప్రక్రియలను వేగవంతం చేయండి**
**ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులతో కలెక్టర్ సమీక్ష.**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 13:** ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు తక్షణ చర్యలు చేపట్టాలని, జిల్లాలో రోడ్డు రవాణా సౌకర్యాలు లేని గిరిజన తండాలకు వెంటనే రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పించాలని ప్రధాన రోడ్లతో ఆ గిరిజన తండాలు అనుసంధానమయ్యేలా వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ,ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి లతో కలిసి గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్,ఆర్ అండ్ బి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కురిసిన వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులు, కల్వర్టులు, మట్టి రోడ్లను త్వరితగతిన మరమ్మతు చేసి, రవాణా సౌకర్యాలకు ఇబ్బందులు కలుగ కుండా పునరుద్ధరించాలని కలెక్టర్ సూచించారు. ఎస్టీ,ఎస్డిఎఫ్ నిధులు సమర్థవంతంగా వినియోగించి, రహదారి కనెక్టివిటీ కల్పించాలని అన్నారు . గిరిజన సంక్షేమ శాఖ ద్వారా పంచాయతీరాజ్ విభాగం నుండి మంజూరైన రహదారుల పనులకు టెండర్ ప్రక్రియలను వేగంగా పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. పాడైపోయిన రోడ్లు ,కల్వర్ట్స్ లకు ఉపాధి హామీ పథకం కింద ప్రతిపాదనలు తీసుకుని తక్షణమే పనులు ప్రారంభించాలని సూచించారు.గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న రహదారి నిర్మాణ పనులను కూడా సమీక్షించారు.గిరిజన తండాలకు రహదారి కనెక్టివిటీ, అన్ని ప్రధాన తండాలలో రహదారులు అందుబాటులోకి



వచ్చేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, కొనసాగుతున్న రోడ్ పనులపై వివరాలను అధికారులు సమర్పించారు. ఈ సమీక్షలో పంచాయతీరాజ్ సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆర్ అండ్ బి డివిజనల్ ఇంజనీర్, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగాధిపతులు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

# జన్మదినం సందర్భంగా కేటీఆర్, హరీష్ రావును కలిసిన రవీందర్ యాదవ్....

**రవీందర్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు**
**తెలిపిన కేటీఆర్, హరీష్ రావు....**
**కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నేతలు...**

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి యువనేత, భారాస పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ కు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్, హరీష్ రావుల ఆశీస్సులను రవీందర్ యాదవ్ తీసుకున్నారు. అనంతరం కేటీఆర్, హరీష్ రావు మాట్లాడుతూ.. పార్టీ కోసం నిరంతరం కష్టపడుతున్న రవీందర్ యాదవ్ కు రానున్న రోజుల్లో మంచి అవకాశం లభిస్తుందని స్పష్టం చేశారు. శేరిలింగంపల్లిలో రానున్న ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని సూచించినట్లుగా ఆయన వెల్లడించారు. కష్టపడిన కార్యకర్తలకు పార్టీ అవకాశం ఇస్తుందన్నారు. ఉద్యమకాలం నుంచి పార్టీ కోసం రవీందర్ యాదవ్ శ్రమిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్టీ నిర్ణయమే శిరోధార్యంగా పని చేసి విజయతీరాలకు చేర్చారని ప్రశంసించారు. శేరిలింగంపల్లిలో పార్టీ బలోపేతం దిశగా మరింత కృషి చేయాలన్నారు. జన్మదినం సందర్భంగా కేటీఆర్, హరీష్ రావును కలిసిన రవీందర్ యాదవ్ కు.. కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. భారాస పార్టీ ముఖ్య నేతలు సైతం విష్ చేశారు. రవీందర్ యాదవ్ శేరిలింగంపల్లిలో పార్టీ కార్యక్రమాల నిర్వహణపై కేటీఆర్,



హరీష్ రావు సంతోషం వ్యక్తం చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశీస్సులు తీసుకున్న రవీందర్ యాదవ్ కు ఈ సందర్భంగా మంచి భవిష్యత్ ఉందని సూచించారు. అనంతరం రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. వచ్చే ప్రతి ఎన్నికల్లో భారాసదే విజయం అని ధీమా వ్యక్తం చేశారు. కేటీఆర్ సూచనలతో పార్టీ బలోపేతం దిశగా పోరాటం



చేస్తామని స్పష్టం చేశారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారందరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రవేట్ కంపెనీ బస్సుల్లలో ప్యాసింజర్ను ఎక్కించుకుంటే ఆటో వాళ్ళం ఎలా బ్రతకాలి

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 13 :** నర్సాపూర్ నుండి మెదక్ రూట్ వెళ్లే ప్యాసింజర్ ని ఆటోల్లలో ఎక్కనివ్వకుండా ప్రైవేట్ కంపెనీ బస్సుల్లలో ఎక్కించుకొని ప్రైవేట్ కంపెనీ బస్సు డ్రైవర్స్ బస్ చార్జీలు తీసుకుంటూ ప్రతిరోజు ఇలా నడుపుతున్నారు. ఈ ప్రైవేట్ కంపెనీ బస్సుల వల్ల నర్సాపూర్ టు మెదక్ రూటు వైపు నడిపే ఆటో డ్రైవర్స్ కి చాలా ఇబ్బందికరంగా ఉందని వారి బాధను తెలియజేశారు .ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు వల్ల ఆటోలన్నీ ఊడ్చుకో నాకినట్టు ఆటో డ్రైవర్స్ బతుకులు ఆగం అయిపోతున్నాయని అన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ ఆటో డ్రైవర్స్ అందరు గమనించి ఈ ప్రైవేట్ బస్సుల పైన చర్య తీసుకోవాలని, అలాగే ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి కూడా తెలియలని ఆటో డ్రైవర్లు అంటున్నారు.





## సంస్థాన్ లో ఘనంగా తెలంగాణ తొలి మాజీ స్పీకర్ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 13( ప్రభాత సూర్య):** తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభ స్పీకర్ ప్రస్తుత శాసనమండలిలో ప్రతిపక్ష నేత విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ బ్రహ్మశ్రీ సిరికొండ మధుసూదనా చారి 69 వ జన్మదిన వేడుకల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో స్వర్ణకార సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రాజకీయాలలో ఉన్నత పదవులు అధిరోహించాలని స్వర్ణకార సంఘం తరపున కోరుకుంటున్నమని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వర్ణ కార సంఘం మండల అధ్యక్షులు దాసోజు వెంకటాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండోజు సంతోష్ కుమార్ చారి,జిల్లా నాయకులు చోల్లోటి యాదగిరిచారీ, రాచకొండ యాదగిరి చారి,కట్ల భాస్కరాచారి, రాచకొండ రామ్మూర్తి చారి, వజ్రాల వెంకటాచారి, కొండపర్తి వెంకటాచారి, సంబోజు సురేష్ చారి,కూరెళ్ళ జలంధర చారి,గుంటోజు కుమార చారి తదితరులు పాల్గొన్నారు.

## ధనవంతులను చూసి ఆడంబరాలకు పోతున్న మధ్యతరగతి ప్రజలు

**వరకట్నాల విషయంలో ధనవంతులు చెప్పేదొకటి చేసేదొకటి**
**ప్రస్తుత పరిస్థితుల్లో పేదవాడు పెళ్లి చేయాలన్న బంగారం కొనాలి అన్న ఆశాజనకమే**



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 13( ప్రభాత సూర్య)** వరకట్నాలను ప్రేరేపిస్తుంది ధనవంతుల కుటుంబాలే క్కువ మొత్తంలో వరకట్నాలు తీసుకుంటుంది. సెలబ్రిటీసే మీది మాటకు వద్దంటూనే కట్నం తీసుకుంటుంది రాజకీయ నాయకులే చట్టాలను చుట్టంగా చేసుకొని కోట్లాంను కోట్లు వరకట్నాలు పుచ్చుకుంటున్న బడా బాబులు వరకట్నం చట్టాలను తుంగలో తొక్కి చోద్యం చూస్తున్నది. పాలకులు ధనవంతుల, సెలబ్రిటీస్, రాజకీయ నాయకుల కుటుంబాలు వరకట్నాల మీద అవగాహన కల్పించేది పోయి పైసల కోసం గడ్డి తింటున్నారు. వరకట్నాలు పెంచుకుంటూ పోతున్నారు పేదోళ్లను బెంబేలెత్తిస్తున్రు పేదోళ్లు బతకడానికి కష్టంగా ఉంటే ఇంకా పెళ్లిళ్లు చేయాలంటే తలపానం తోకకు వస్తుంది. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్టు మిమ్మల్ని చూసి పేదోళ్లు దిగులు చెందుతుంద్రు మిమ్మల్ని చూసి పేదోళ్లు ఆదర్శంగా తీసుకోవాలే గాని స్ఫూర్తిగా చెప్పుకోవాలే గాని దడ పుట్టించేల వ్యవహరిస్తున్నారు అందరి సంపద మీరే దోచుకొని తింటున్నట్టు ఉంది. స్థాయికి మించి ఆస్తులు అంతస్తులు ఐశ్వర్యం ఎక్కడి నుంచి వస్తుంది ఈ ధనం ఏం చేస్తే వస్తుంది ఈ ఐశ్వర్యం ప్రస్తుత కాలానికి సామాన్యులు భూమి ప్లాటు కొనేటట్టు లేదు బంగారం కొనేటట్టు లేదు ఇంకా పిల్ల పెళ్లి చేయాలంటే అవయవాలు అమ్ముకోవాలనెమో. బాలు కత్తుల

## మర్రిగూడ సాక్షి రిపోర్టర్ను పరామర్శించిన టీఆర్ఎస్ నాయకులు



**మర్రిగూడ ప్రభాతసూర్య 13** నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సాక్షి రిపోర్టర్ వడ్డే రమేష్ను ఆయన నివాసంలో మర్రిగూడ మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంతరాజు గౌడ్ పరామర్శించారు. ఆయనతో పాటు బిఆర్ఎస్ నాయకులు లింగం గౌడ్, రాజు నాయక్ తదితరులు కూడా పాల్గొన్నారు. రిపోర్టర్ వడ్డే రమేష్ను వారు కలిసి పరామర్శించి, ధైర్యం చెప్పారు.

## గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం పై అవగాహన సదస్సు



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 13( ప్రభాత సూర్య):** :యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పోషణ మాసం సందర్భంగా మహిళలు పిల్లలలో పౌష్టిక ఆహార లోపాన్ని నివారించే లక్ష్యంతో ప్రత్యేక అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ కె.శ్రీదేవి, డాక్టర్ జ్యోష్ణ,సూపవైజర్ వరలక్ష్మి విచ్చేసి మాట్లాడుతూ గర్భధారణ సమయంలో శిశువులకు తీసుకోవలసిన సమతుల్య ఆహారం గురించి వివరించి పౌష్టిక ఆహార కిట్ల వినియోగాన్ని ప్రోత్సహించారు. అనంతరం స్థానిక మహిళలలో ఆరోగ్యం మరియు పారిశుద్ధ పద్ధతులపై మరింత అవగాహన కల్పించారు. పౌష్టిక ఆహారం తీసుకోవడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు రక్తహీనత నివారణ మార్గాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం మేరీ అలాగే అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# సిఐటియు మునిసిపల్ కార్మికుల రాష్ట్ర 5 వ మహాసభలను విజయవంతం చేయండి

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

**తుర్కయంజాల్,అక్టోబర్ 13, ప్రభాత సూర్య:** అక్టోబర్ 14, 15వ తేదీల్లో రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపల్ పట్టణం, మన్నెగూడలోని నీలం సంజీవరెడ్డి నగర్ లో గల చలసాని వారి కళ్యాణ మండపంలో జరిగే తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర 5 వ మహాసభల ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ఇక్కడకు విచ్చేసిన సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ రాగన్నగూడలోని సిఐటియు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ తుర్కయంజాల్ పట్టణంలో జరిగే మున్సిపల్ కార్మికుల మహాసభలు కార్మికుల యొక్క జీవితాలను మార్చే విధంగా వారి సమస్యల పైన చర్చించనున్నామని వారు ఎదుర్కొంటున్న సమస్యల మీద భవిష్యత్తులో ప్రభుత్వంతో పోరాటాలకు శ్రీకారం చుడతామని అన్నారు. ఈ సందర్భంగా 14వ తేదీ ఉదయం 11 గంటలకు రాగన్నగూడ మున్సిపల్ వార్డు కార్యాలయం నుండి మహాసభ ప్రాంగణం వరకు వేలాది మంది కార్మికులతో మహాప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించనున్నామని ఈ కార్యక్రమానికి కార్మిక వర్గం పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో గత 3 సంవత్సరాల కాలంలో జరిగిన కార్యక్రమాలపై, ప్రభుత్వం కార్మిక వర్గంపై అనుసరించిన విధానాలను సమీక్షించి, భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకొని ముందుకు వెళ్తామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి ఇప్పటికే అనేక సార్లు మున్సిపల్ కార్మికుల డిమాండ్ల పై అనేకసార్లు ప్రభుత్వానికి విన్నవించిన పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. అధికారంలోకి రాకముందు కార్మికులందరినీ పర్మనెంట్ చేస్తమని, పనికి తగ్గ వేతనాలు ఇస్తామని చేసిన వాగ్దానాలు అమలు చేసే పరిస్థితి లేదని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నారు. ఇప్పటికయినా మున్సిపాలిటీల్లో వివిధ విభాగాల్లో పని చేసే ఔట్ సోర్సింగ్ ,, పార్ట్ టైం, ఫుల్ టైం కార్మికులను పర్మనెంట్ చేయాలని, 2వనీ ప్రకటించడంలో తీవ్రమైన జాప్యం జరుగుతుందని తక్షణమే ప్రకటించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలని, కార్మికులందరికీ వారాంతపు సెలవులతో పాటు ప్రభుత్వ సెలవులను కూడా అమలు చేయాలని స్థానిక సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ మున్సిపల్ కార్మికులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం శ్రావణ్ కుమార్, సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు డి కిషన్, డి జగదీష్, జిల్లా కమిటీ సభ్యులు ఈ నరసింహ, టి నరసింహ, సిహెచ్ ఎల్లేష్, తుర్కయంజాల్ మున్సిపల్ నాయకులు ఎం సత్యనారాయణ, కుంచం వెంకటకృష్ణ, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



## అనుమతులు లేకుండా డైరీ ఫామ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

ఉప్పల సంతోష్ కుమార్


**నల్గొండ అక్టోబర్13 ప్రభాత సూర్య** నల్లగొండ జిల్లా నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో అనుమతి లేకుండా డైరీ ఫామ్ బిజినెస్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని నకిరేకల్ కు చెందిన ఉప్పల సంతోష్ కుమార్ సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి కి వినతిపత్రం అందజేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిరేకల్ మున్సిపాలిటిలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణము హైకోర్ట్ కేసు పైలు గల్లంతు నకిరేకల్ మున్సిపాలిటి లో హైకోర్ట్ , లోకయుక్త , మానవ హక్కుల కమిషన్ సమాచార హక్కు చట్టముకి సంబందించిన ఉత్తర్వుల పైలు పత్రాలు గల్లంతు అయింది పోయింది అని పిబ్రవరి 2024 నుండి ఎటువంటి చర్యలు తీసుకోవదం లేదు. అదే ఇల్లిగల్ నిర్మాణములో ఇంటి యజమాని అయిన ప్రభుత్వ ఉద్యోగి చెవుగోని రవికుమార్, అతని సోదరులు కోర్ట్ ఉత్తర్వులను ఉల్లంగించి డైరి ఫామ్ బిజినెస్ ఎటివంటి పర్మిషన్ లేకుండ యధేచ్చగా చేస్తున్నారు. హైకోర్ట్ అర్డర్ తో కూల్చివేయవల్సిన నిర్మాణములో మున్సిపాలిటి అధికారుల అండతో వ్యాపార కార్యకలపాలు సాగిస్తున్నారు. నకిరేకల్ మున్సిపాలిటి అధికారులు ఎన్ని సార్లు పిర్యాదు చేసిన పట్టించుకోవడము లేదు అని సోమవారం ప్రజవాణి కలెక్టర్ కు పిర్యాదు చేయడము జరిగింది. ఈ విషయము లో మరల హైకోర్ట్ లోకయుక్తని అశ్రయిస్తాను అని పిర్యాదు దారుడు ఉప్పల సంతోష్ కుమార్ తెలియజేయడము జరిగింది. మున్సిపాలిటి లో కేసు పైలు పోవడము వెనుక అస్సలు కుట్ర ఏమిటి విచారణ జరుపించి చట్ట పరమైన చర్యలు తీసుకోవలి న్యాయము చేయాలి అని ఉన్నత అధికారులని కోరడము జరిగింది.

## మునుగోడులో నెలకొన్న సమస్యలపై కలెక్టర్ కు ఫిర్యాదు

సమస్యలు పరిష్కరించాలని డి ఎల్పిఓ కు ఆదేశం



**మునుగోడు సెప్టెంబర్ 13( సూర్య సూర్య):** నల్గొండ జిల్లా మునుగోడు మండల కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి కి వినతి పత్రం అందజేశారు.. స్పందించిన కలెక్టర్ డిఎల్పిఓ కు సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.. వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలీ. 1 వ వార్డులో ప్రధాన రహదారి వెంట కంపచెట్లు పూర్తిగా నిండుకొని ఉండి, చెత్త చెదారంతో కూడుకొని దుర్గంధం వాసన వస్తుంది. కుక్కల బెడద ఒకవైపు క్రిమి కీటకాల భయం మరో వైపు ప్రజలు పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. జాతీయ మాల మహానాడు నాయకులు బెల్లపు బాల శివరాజ్, బొల్లు సైదులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన అనంత రాజు గౌడ్



**మర్రిగూడ : ప్రభాత సూర్య 13** మండల కేంద్రంలోని విజయం గార్డెన్లో సోమవారం ఘనంగా నిర్వహించిన రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పగిల్ల రమేష్ దంపతుల కుమారుల నూతన పట్టువస్త్రాలకారణ కార్యక్రమంలో మర్రిగూడ మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంత రాజు గౌడ్, జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంత రాజు గౌడ్ చిన్నారులకు అక్షింతలు వేసి ఆశీర్వదిస్తూ మంచి భవిష్యత్తు కోరారు. కుటుంబ సభ్యులతో పాటు బంధువులు, స్నేహితులు పెద్ద ఎత్తున హాజరై చిన్నారులకు ఆశీర్వచనాలు అందించారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బుడిగపాక జగన్

బండ తిమ్మాపురం గ్రామం నుండి
వెలుగులోకి వచ్చిన బుడిగపాక జగన్
ఆటపాటలతో ప్రజల్లో చైతన్యం రేపిన కళాకారుడు
అనేకమంది యువ కళాకారులను తీర్చిదిద్దిన గురువు
సర్పంచ్ బరిలోకి దిగాలని ప్రజల డిమాండ్
ప్రజల భవిష్యత్తు కోసం పోరాడే నాయకుడని విశ్వాసం
జగన్ రాజకీయ రంగప్రవేశం చేస్తారా? ు మండలంలో చర్చ




**నాంపల్లి ప్రభాత సూర్య 13** నాంపల్లి మండలంలోని చిన్న గ్రామం బండ తిమ్మాపురంలో జన్మించిన బుడిగపాక జగన్ తన కళా ప్రతిభతో ప్రజల్లో చైతన్యం నింపిన వ్యక్తి. ఆటపాటల ద్వారా సామాజిక సమస్యలను వెలుగులోకి తెచ్చి, విప్లవ బాటలో నడుస్తూ అనేకమంది యువ కళాకారులను తీర్చిదిద్దిన ఘనత ఆయనదే. ఇప్పుడు అదే జగన్ను సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగాలని బండ తిమ్మాపురం గ్రామ ప్రజలు కోరుతున్నారు. "తన ఆటపాటతో ప్రజల్లో అవగాహన తీసుకువచ్చిన జగన్, రాజకీయ రంగంలోకి వస్తే ప్రజల భవిష్యత్తు కోసం కష్టపడే నాయకుడవుతాడు" అని స్థానికులు అంటున్నారు. జగన్ నిజంగా బరిలోకి దిగుతారా? లేక ప్ర జల అభిమానం, ఆకాంక్షలకే పరిమితమవుతారా? అనేది ప్రస్తుతం మండల రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## పేకాట శిబిరం పై దాడి చేసిన వెల్దుర్తి పోలీసులు

చట్ట వ్యతిరేక కార్య కలపాలకు పాల్పడితే
కఠినమైన చర్యలు తీసుకుంటాం
వెల్దుర్తి ఎస్ఐ రాజు



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 13 :** చట్ట వ్యతిరేకంగా ఎవరైనా జూదం ఆడితే చర్యలు తీసుకుంటామని మెదక్ జిల్లా వెల్దుర్తి ఎస్ఐ రాజు తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నమ్మదగిన సమాచారం మేరకు దామరంచ అడవి ప్రాంతంలో బొమ్మ, బొరుసు ఆడుతున్న శిబిరంపై దాడి నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడిలో బొమ్మ బొరుసు అడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని, వారి నుండి రూ 3,69,500 లక్షల నగదు, 8 మొబైల్ ఫోన్లు, ఐదు మోటర్ సైకిల్ లు స్వాధీనం చేసుకొని అరెస్టు చేసినట్టు తెలిపారు. అక్కడినుండి పారిపోయిన మరో పదిమంది నీ పట్టుకునేందుకు సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చట్ట విరుద్ధంగా ఎవరైనా పేకాట ఆడితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. పేకాట జూదంకు అలవాటు పడి చాలామంది డబ్బులు పోగొట్టుకొని తమ కుటుంబంలో గొడవలు చేస్తున్నారని పేర్కొన్నారు.




## ప్రజావాణి కార్యక్రమానికి 38 ప్రజా దరఖాస్తులు

ప్రజల ప్రధాన సమస్యలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలి: సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య



**ప్రబాద సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 13:** జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 38 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్,మాధురి , నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ప్రతి అర్జీ పై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు . అలాగే ప్రజల ప్రధాన సమస్యలపై పూర్తి దృష్టి సారించాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమతుల ఆహారంతోనే సరైన ఆరోగ్యం

:మెదక్ జిల్లా జిల్లా ఇన్చార్జి డీ దబ్ల్యు ఓ హేమ భార్గవి



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 13 :** శివంపేట మండలంలోని స్థానిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో పోషణ మాసం సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఐసిడిఎస్ అధికారులు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ ఇన్చార్జి డి డబ్ల్యు ఓ హేమ భార్గవి మాట్లాడుతూ పిల్లలకు చిన్న వయసు నుండే మంచి సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా రాబోయే తరానికి మంచి ఆరోగ్యం అంతమైన సమాజాన్ని తయారు చేసుకోవచ్చని, ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలంటే ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో మనం నాణ్యమైన పోషకాహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉంటే ఉన్నత శిఖరాలకు ఎదుగుదామని ఈ సందర్భంగా తెలియపరిచారు ఈ కార్యక్రమంలో స్థానిక పిహెచ్సి డాక్టర్ పాల్గొని పిల్లలకు పరిశుభ్రతలపైన, ఆరోగ్యం పైన అవగాహన కల్పించారు అదేవిధంగా పాఠశాల హెచ్ఎం మరియు టీచర్లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పిల్లలకు ఎస్సే రైటింగ్ ఉపన్యాసా,పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు అధికారులు. ఈ కార్యక్రమంలో అక్కడ ఏర్పాటు చేసిన ఆకుకూరల స్టాళ్లను డి డబ్ల్యు ఓ సందర్శించి ఎవరైతే ఎక్కువ ఆకుకూరలను సేకరించి తీసుకువచ్చారో ఆ విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు వసుమతి, సంతోష, అంగన్వాడీ టీచర్లు పిల్లలు పాల్గొన్నారు.

## జిషాన్ పటేల్ కు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సర్టిఫికెట్ ప్రధానం



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 13( ప్రభాత సూర్య):** టి.టి.టి.డబ్ల్యూ.ఎస్ 247 బ్యాచ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ లో యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ జిషన్ అలీ పటేల్ కి ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ ట్రైనర్ సర్టిఫికెట్ ని హైదరాబాదులోని క్షత్రియ హోటల్ లో సమావేశం ఏర్పాటు చేసి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకర్ శ్రీ గంప నాగేశ్వరరావు, కే.మాధవి, రామచంద్రుడు, ఎల్.రమేష్ ఇంచార్జ్ పరమేష్ పర్వతం విచ్చేసి వారి చేతుల మీదగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా తులసి కృష్ణ, ఉమర్ మాట్లాడుతూ ట్రైనింగ్ సమయంలో జిషాన్ పటేల్ చూపించిన అద్భుతమైన నాయకత్వం నైపుణ్యం కమ్యూనికేషన్ స్కిల్స్ సానుకుల దృక్పధం అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నదని అనేక మందికి ప్రేరణంగా నిలవాలని ఆకర్షించారు

## గణేష్ నగర్ లో సి సి రోడ్ లు వేయాలి

:సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు
సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం




**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 13 :** సంగారెడ్డి జిల్లా కేంద్ర పట్టణంలోని గణేష్ నగర్ లో సి సి రోడ్ లు వెంటనే వేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ను కోరారు. నేడు సిపిఎం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆఫీస్ దగ్గర లో ఉన్న గణేష్ నగర్ లో సిసి రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని సిసి రోడ్లు నిర్మి చాలని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ, కాలనీవాసులు ఈశ్వర్, అంబయ్య కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు

:అదనపు కలెక్టర్ మాధురి

**ప్రభత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 13 :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ మాధురి (రెవిన్యూ) తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్ల గురించి సోమవారం హైదరాబాదు నుంచి కన్స్యూమర్ అఫైర్స్ సివిల్ సప్లై డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ స్టీఫెన్ రవీంద్ర అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఐకెపి తరపున101, పిఎసిఎస్ కు సంబంధించి 88, డి సి ఎం ఎస్ తరపున 26 , ఎఫ్ పి ఓ 01,మొత్తం 216 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 195 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని, అందులో సన్న రకం 20 వేల మెట్రిక్ టన్నులు అంచనా వేస్తున్నట్లు తెలిపారు.



ఇందుకు అవసరమైన గన్ని సంచులు, తూకాలు, తేమ నిర్ధారణ యంత్రాలు, తదితర కొరత లేకుండా చూస్తామన్నారు. గతేడాది ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద వచ్చిన సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఈ సీజన్లో తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ, మండల, పిపిసి స్థాయిలోనూ సూపర్వైజర్స్ టీమ్స్ ఏర్పాటు చేసి



రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్లో డి ఎమ్ సివిల్ సప్లై అధికారి అంబదాస్ రాజేశ్వర్ , జిల్లా పౌరసరఫరాల అధికారి బాల సరోజ , జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జిల్లా సహకార శాఖ అధికారి కిరణ్ కుమార్, పి డి డిఆర్డిఏ జ్యోతి, తూనికలు కొలతల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న

ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 13( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల జనగాం గ్రామానికి చెందిన ఓర్సు దశరథ,కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్,తక్షణ సహాయంగా ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు.ఈ నేపద్యం లో నేడు మృతుని కుమార్తె గంగోత్రి భవిష్యత్తు కోసం ప్రతి నెల 3000/ వేల రూపాయలు పోస్ట్ ఆఫీస్ నందు డిపాజిట్ చేయనున్నారు.అదేవిధంగా అమ్మాయి భవిష్యత్తు కు పూర్తి బాధ్యత తమదేనని ఈ ఎల్ వి ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు అభిమానులు, తదితరులు,పాల్గొన్నారు.

## ఘనంగా నల్ల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



**చౌటుప్పల్.అక్టోబర్ 13. ప్రభాత సూర్య :** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు నల్ల శ్రీనివాస్ జన్మదిన వేడుకలను సోమవారం ఆయన నివాస గృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బత్తుల మహేష్ గౌడ్, పర్నె శ్రీనివాస్ రెడ్డి, పర్నె సంతోష్ రెడ్డి,పర్నె అజయ్, బొమ్మిరెడ్డి లింగారెడ్డి, నల్ల ఉదయ్, బడుగు హరినాథ్, పాలెం వెంకటేష్ లు పాల్గొని పుష్పగుచ్ఛం అందజేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేత

-విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి..

-చింతలగూడెం మాజీ ఉపసర్పంచ్ ముస్కు అంజిరెడ్డి

**చౌటుప్పల్. అక్టోబర్ 13. ప్రభాత సూర్య :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగ పోటీల్లో రాణించాలంటే లక్ష్య సాధనతో పాటు నిరంతర కృషి చేయాలని చింతలగూడెం మాజీ ఉపసర్పంచ్ ముస్కు అంజిరెడ్డి అన్నారు, సోమవారం చౌటుప్పల్ మండలం, చింతలగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు క్రికెట్ బ్యాట్, చెస్ బోర్డ్స్, ఫుట్బాల్ ,రింగ్ బాల్స్, వాలీబాల్స్ వంటి ఆట వస్తువులను చింతలగూడెం మాజీ ఉపసర్పంచ్ ముస్కు అంజిరెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అందచేశారు.అనంతరం వారు మాట్లాడుతూ... నేటి బాలలే రేపటి పౌరులని సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర ఎంతో ఉంటుందని అన్నారు.



విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మ కంటి కిషోర్, ఎర్నం శీను, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయి పై దాడి హేయమైన చర్య

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం

ముందు నల్ల జెండాలతో నిరసన

ఢిల్లీ పోలీసు యంత్రాంగం నిందితుని

వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించిన ఎమ్మార్పీఎస్

జిల్లా అధ్యక్షుడు మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 13:** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయిపై దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంగారెడ్డిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి వి.ఎస్. రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నల్లజెండాలతో భారీ నిరసన ధర్నా నిర్వహించారు. నిరసనకారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ క్రింది డిమాండ్లను సమర్పించారు 1. దాడికి పాల్పడిన వ్యక్తిపై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి. 2. దాడికి వెనుక ఉన్న శక్తులను గుర్తించి, వారికి శిక్షలు పడేలా సమగ్రమైన దర్యాప్తు జరిపించాలి.3. దర్యాప్తు కోసం సుప్రీం కోర్టులో అనుభవం కలిగిన, ప్రజాస్వామిక దృక్పథం కలిగిన రిటైర్డు జడ్జీలను నియమించాలి. 4. ఇలాంటి ఘటనలు ఉన్నత న్యాయవ్యవస్థల్లో పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి. ఈ డిమాండ్లను తక్షణమే పరిగణనలోకి తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని



జిల్లా కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం అనంతరం కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు ఫాటోళ్ల వెంకటేష్, నల్లోల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి, రవి మాదిగబిఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు, వెలిమల ప్రమోద్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కృసారం నటరాజ్ మాదిగ ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి, దండు జయరాజ్ మాదిగ ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు, బండ రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి, మాస్కురి సాయిలు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి, కోలుకుంద మోహన్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి, కొంగేరి కృష్ణ మాదిగ ఎంఎస్పీ నాయకులు, జంగం విజయ్ ప్రసాద్ మాదిగ ఎమ్మార్పీఎస్ మునిపల్లి మండల కన్వీనర్, కందుకూరు యేసయ్య మాదిగ, బందెల రవికుమార్ మాదిగ, రాజేందర్ మాదిగ, దుర్గాదాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ దంపతులపై హత్య మరియు హత్యాయత్నం కేసు

**నిందితుడు అరెస్టు బంగారం, నగదు, మత్తు మాత్రలు, మొబైల్ ఫోన్ స్వాధీనం?**

**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా, గంగాధర పోలీసు స్టేషన్ పరిధిలోని గర్షకుర్తి గ్రామంలో ఇటీవల జరిగిన వృద్ధ దంపతులపై హత్యాయత్నం, హత్య కేసులో గంగాధర పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు కత్తి శివ ను అరెస్టు చేసి, అతని వద్ద నుండి దొంగిలించిన బంగారు ఆభరణాలు మరియు నేరానికి ఉపయోగించిన మత్తు మాత్రలను, సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు.సంఘటన వివరాలు:గర్షకుర్తి గ్రామానికి చెందిన గజ్జల శంకరయ్య అతని భార్య గజ్జల లక్ష్మి, వారు ఒంటరిగా ఉంటున్నారు.వారి ఇంటికి సమీపంలో ఉండే నిందితుడు కత్తి శివ అనునతను అప్పుడప్పుడు వారికి బయట నుండి మందులు, అవసరము ఉండే ఇంటి సామానులు తెచ్చి ఇచ్చి సహాయపడేవాడు. శివ ఈ మద్య ఆన్ లైన్ లో బెట్టింగ్ లు, పేకాట లాంటి వాటికి అలవాటు పడి, అప్పులు ఎక్కువ అయి, ఖర్చులు, జల్సాల నిమిత్తం డబ్బులు అవసరము గురించి గజ్జల శంకరయ్య మరియు లక్ష్మి లను చంపి, లక్ష్మీ మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడును దొంగిలించాలని పథకం వేశాడు. కానీ వారిని డైరెక్ట్ గా హత్య చేస్తే దొరికిపోయి తనకు శిక్ష పడుతుందని, వారికి తెలియకుండా, వృద్దులు వాళ్ళకే ఏదో అనారోగ్యం వచ్చి చనిపోయారు అని క్రియేట్, చేసి, వాళ్ళు చనిపోయిన తరువాత బంగారం




దొంగతనం చేయాలన్న ఉద్దేశ్యముతో, ప్లాన్ ప్రకారం తాను గతంలో ముంబైలో కల్లు దుకాణంలో పని చేస్తున్నప్పుడు, కల్లు దుకాణము యజమాని మత్తు కోసం కల్లులో కలిపే టాబ్లెట్లు ఎవరికి తెలియకుండా దాచుకుని, ప్లాన్ ప్రకారం తేదీ అక్టోబర్ 7, 2025 న శంకరయ్య, లక్ష్మిలకు జ్వరం, జలుబు , దగ్గు మరియు ఒళ్లు నొప్పులు ఉన్నాయని తెలుసుకొని, వారి ఇంటికి తన దగ్గరున్న మత్తు మాత్రలు ఆ వృద్దుల వద్దకు తీసుకపోయి, ఇవి వేసుకుంటే మీ జ్వరం, జలుబు, దగ్గు మరియు ఒళ్లు నొప్పులు వెంటనే తగ్గుతాయని నమ్మించి, అ ఇద్దరు వృద్దులు ఒక్కొక్కరు ఆరు మాత్రలు చొప్పున మింగేలా చేశాడు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేత లకు బహుమతులు అందజేత....



**మియాపూర్ ప్రభాత సూర్య :** మియాపూర్లోని నీలిమ గ్రీన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ క్రికెట్ అకాడమీ సి.వో. ఈ. సి.ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ అవార్డు పంపిణీ కార్యక్రమం ను ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపకుడు, ఛైర్మన్ శ్రీ యలమంచి ఉదయ్ కిరణ్ ముఖ్య అతిధిగా హాజరై, విజేతలు, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుల గ్రహీతలు, బెస్ట్ వికెట్కీపర్, బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్మన్లకు మెమెంటోలు , షీల్డ్స్ అందజేశారు. యలమంచి ఉదయ్ కిరణ్ తన ప్రసంగంలో "క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి. ఇలాంటి అకాడమీలు భవిష్యత్తు క్రీడా ప్రతిభావంతులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయి," అని పేర్కొన్నారు.విజేతలు, వారి తల్లిదండ్రులను వారి నిరంతర ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, అకాడమీ ఫౌండర్ శ్రీ మానస్ ముట్టవారపు, కోచులు దివాకర్, విష్ణు లను, వారి అద్భుత శిక్షణా నైపుణ్యాలు , యువ క్రీడాకారుల ప్రతిభాభివృద్ధిలో చేసిన అంకితభావం కోసం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంలో వారికి శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో శరత్, రాధాకృష్ణ, గోకినేపల్లి రమేష్, మధు, సతీష్, సహా అనేక చిన్నారులు, తల్లిదండ్రులు, కోచులు , గ్రౌండ్ సిబ్బంది ఘనంగా పాల్గొన్నారు, కార్యక్రమాన్ని మరింత స్ఫూర్తిదాయకంగా, ఘనతవంతంగా స్మరణీయంగా తీర్చిదిద్దారు.ఖ

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న

ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్





**నారాయణపురం.ప్రభాత సూర్య13**సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని జనగాం గ్రామానికి చెందిన ఓర్సు దశరథ,కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్,తక్షణ సహాయంగా ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు.ఈ నేపద్యం లో నేడు మృతుని కుమార్తె గంగోత్రి భవిష్యత్తు కోసం ప్రతి నెల 3000/ వేల రూపాయలు పోస్ట్ ఆఫీస్ నందు డిపాజిట్ చేయనున్నారు. అదేవిధంగా అమ్మాయి భవిష్యత్తు కు పూర్తి బాధ్యత తమదేనని ఈ ఎల్ వి ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

## అర్చక సంఘం ఆధ్వర్యంలో శివునికి ప్రత్యేక పూజలు



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 13 :** తెలంగాణ వీరశైవ జంగమ అర్చక పురోహిత సంక్షేమ సంఘం సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో సోమవారంనాడు సదాశివపేట మండలం ఆరూర్ గ్రామ శివారులో కొలువైన శ్రీ లక్ష్మి, కాలభైరవ, కుబేర స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు మడుపతి సంతోష్ స్వామి ఆధ్వర్యంలో సృష్టి స్థితిలయ తిరోధాన కారకుడు అయినటువంటి పరమేశ్వరునికి అత్యంత ప్రీతికరమైన నక్షత్రం ఆరుద్ర నక్షత్రం, కావున ఆరోజు ప్రతి ఒక్కరూ అర్చకులు లోక కళ్యాణార్ధం, దేశం సుభిక్షంగా ఉండడానికి పాడిపంటలు సమృద్ధిగా పండడానికి మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకం నిర్వహించరూ.ఈ కార్యక్రమానికి శ్రీ శ్రీ 108 వీరేశ్వర శివాచార్యా మహాస్వామి ధనసిరి అప్పగారు పాల్గొని భక్తులకు ఉపన్యాసం చేశారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యనిర్వహక్కులు, గౌతమ్ స్వామి, అయ్యప్పస్వామి, ఆడివయ్య స్వామి, రాష్ట్ర అధ్యక్షుడు వీరయ్య స్వామి ,నరేష్ స్వామి, నగేష్ స్వామి, బసవలింగం స్వామి, తదితర అర్చకులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య 55

**జగిత్యాల :** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు. సోమ వారం కలెక్టరేట్ ఆడిటోరి యంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతు లను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి స్వీకరించా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలనుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సాను కూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపా లని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 55 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదన పు కలెక్టర్ లు బి. ఎస్ లత, బి.రాజగౌడ్, జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సూధన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ హరిణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## యూనిసెఫ్ కార్యక్రమాలపై సమీక్ష

**కరీంనగర్ :** యూనిసెఫ్ సహకారంతో రానున్న రోజుల్లో స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా జిల్లాలో చేపట్టే వివిధ కార్యక్రమాలపై ఆ సంస్థ అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమావేశమయ్యారు. ఈనెల 15న గల గ్లోబల్ హ్యాండ్ వాష్ డే, స్వచ్ఛ హరిత విద్యాలయాల నమోదు, అంగన్వాడీలు, ఆరోగ్య కేంద్రాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం మెరుగుపరచడం వంటి విషయాలపై ప్రతినిధులతో చర్చించారు. జిల్లాలో పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. స్వచ్ఛ హరిత విద్యాలయాల నమోదులో భాగంగా జిల్లాలోని పాఠశాలల్లో విజయవంతంగా సాగుతున్న విటమిన్ గార్డెన్ గురించి తెలియజేయాలని అన్నారు.

# గుజరాత్‌లో ఆర్థిక పారదర్శకత సున్నా

హైదరాబాద్

దేశంలోని ఇతర రాష్ట్రాలకు గుజరాత్ 'రోల్ మాడల్' అంటూ ప్రధాని నరేంద్ర మోదీ తరుచూ వల్లె వేస్తారు. అయితే, గుజరాత్ మాడల్.. ఓ మేడి పండు అని ఇప్పటికే పలు ప్రగతిశీల సూచీలు తేటతెల్లం చేశాయి. ఇప్పుడు ఆ రాష్ట్రంలో భారీఎత్తున నిధులు గోల్‌మాల్ అయినట్టు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గుజరాత్‌లోని 8 మునిసిపల్ కార్పొరేషన్లలో నిధుల వ్యయానికి సంబంధించిన లెక్కల్లో స్పష్టత కొరవడింది. నిధుల ఖర్చులో ఆర్థిక పారదర్శకత, వ్యవస్థాగత నిర్లక్ష్యం, ఉల్లంఘనలు జరిగినట్టు తెలిసింది. గడిచిన ఏడేండ్లుగా ఆయా మునిసిపాలిటీల్లో ఆడిటింగ్ అనేదే జరుగలేదని తేలింది. ఈ మేరకు హక్కుల కార్యకర్త, ప్రొఫెసర్ హేమంత్ కుమార్ షా సమాచారహక్కు చట్టం ద్వారా అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం స్పందించింది.



**అసలేం జరిగింది?**

ప్రజలు చెల్లించే పన్నులతో మునిసిపల్ కార్పొరేషన్లు నగరాభివృద్ధి పనులను చేస్తాయి. అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేసిన ప్రతీ పైసాను అధికారులు రికార్డుల్లో నమోదు చేయాలి. ఈ వ్యయం సక్రమంగా జరిగిందా? లేదా? అని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) లేదా లోకల్ ఫండ్ ఆడిట్ ఆఫీసు అధికారులు ప్రతీ ఏటా ఆడిటింగ్ నిర్వహించాలి. అప్పుడే పౌరులు కట్టిన ప్రతీ రూపాయికి జవాబుదారీతనం ఉంటుంది. అయితే, గుజరాత్‌లోని అహ్మదాబాద్, గాంధీనగర్, రాజ్‌కోట్, జామ్‌నగర్, భావ్‌నగర్, జునాగఢ్, సూరత్, వడోదరా మునిసిపల్ కార్పొరేషన్లలో గడిచిన కొన్నేండ్లుగా ఆడిటింగ్ ప్రక్రియ జరుగట్లేదు. దీంతో ఈ కాలంలో ఖర్చు చేసిన రూ. 2 లక్షల కోట్ల ప్రజాధనం ఎందుకు? ఏయే పనులకు? ఖర్చు చేశారన్న విషయంలో స్పష్టత కొరవడింది.

**ఎలా బయటపడింది?**

మునిసిపల్ కార్పొరేషన్ల నిధుల ఖర్చుకు సంబంధించి సాధారణంగా ప్రతీఏటా అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం కాగ్ నివేదికను ప్రవేశ పెట్టాల్సి ఉంటుంది. అయితే, గత కొన్నేండ్లుగా ఇది జరుగట్లేదు. దీంతో హక్కుల కార్యకర్త హేమంత్ కుమార్ షా సమాచారహక్కు చట్టం ద్వారా ఈ మేరకు ప్రశ్నించారు. హేమంత్ ప్రశ్నకు స్పందించిన సంబంధిత అధికారులు.. అహ్మదాబాద్, సూరత్, వడోదర మునిసిపాలిటీలో గడిచిన ఏడేండ్లుగా, రాజ్‌కోట్‌లో గడిచిన ఆరేండ్లుగా, జామ్‌నగర్, భావ్‌నగర్‌లో ఐదేండ్లుగా, గాంధీనగర్, జునాగఢ్ మునిసిపాలిటీలో గడిచిన నాలుగేండ్లుగా ఆడిటింగ్ నిర్వహించలేదని జవాబిచ్చారు. అంటే, ప్రభుత్వం ఇచ్చిన సమాధానం ప్రకారం.. ఈ వ్యవధిలో ఖర్చు చేసిన దాదాపు రూ. 2 లక్షల కోట్ల నిధులు పారదర్శకంగా ఖర్చు చేశారో లేదో తెలియదన్నమాట. దీంతో నెటిజన్లు గుజరాత్ మాడల్‌పై విమర్శలు వ్యక్తం చేశారు. గుజరాత్ రోల్ మాడల్ కాదు.. లూట్ మాడల్ అంటూ మండిపడ్డారు.

## భూటాన్ వల్లే బెంగాల్‌లో వరదలు..

# పరిహారం చెల్లించాలి

ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో భారీ వరదలు బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే జల్‌పాయిగుడీ జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపడుతున్న సహాయక, పునరావాస చర్యలను ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భూటాన్ నుంచి వెల్లువెత్తిన జలప్రవాహం కారణంగానే వరదలు సంభవించాయని ఆరోపించారు. జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. "భూటాన్ నుంచి ముంచుకొచ్చిన నదీ జలాల కారణంగానే మాకు నష్టం జరిగింది. ఆ దేశం పరిహారం చెల్లించాలి" అని సీఎం మమతా బెనర్జీ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వమే అన్ని సహాయక, పునరావాస చర్యలు చేపడుతోందన్నారు. కేంద్రం తరఫున ఎటువంటి ఆర్థిక సాయం లేదని ఆరోపించారు. భారత్–భూటాన్ ఉమ్మడి నదీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, అందులో పశ్చిమ బెంగాల్ (%ఔవర్ దీవఅస్త్రుఖశ్రీ చీవఒం%)ను భాగం చేయాలని తమ ప్రభుత్వం చాలా కాలంగా డిమాండ్ చేస్తోందన్నారు. తమ ఒత్తిడితో ఈ నెల 16న కేంద్రం ఓ సమావేశాన్ని ఏర్పాటు చేసిందని, దీనికి రాష్ట్ర అధికారులు హాజరవుతారని వెల్లడించారు. ఇటీవల పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్, జల్‌పాయిగుడీ తదితర ప్రాంతాల్లో వర్షాలు బీభత్సం సృష్టించాయి.



భారీ స్థాయిలో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనల్లో దాదాపు 32 మంది మృతి చెందారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. నేపాల్, భూటాన్‌లోనూ ఎడతెరిపిలేని వర్షాలతో నష్టం వాటిల్లింది. ఈ వరదలు, వాటి వల్ల జరిగిన విధ్వంసానికి మానవ తప్పిదమే కారణమని దీదీ ఇటీవల ఆరోపించారు. వరద ప్రభావిత ప్రాంతాలను ఆమె సందర్శించడం ఇది రెండోసారి.

# ప్రపంచానికి మరింత మంది ట్రంప్‌లు కావాలి

ఇజ్రాయెల్ హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదర్చడంలో కీలక పాత్ర పోషించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు బెంజమిన్ నెతన్యాహు సర్కారు ఘనంగా కృతజ్ఞతలు తెలిపింది. ఇజ్రాయెల్ చట్టసభ కనేసేట్ ఆయనకు స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చింది. ప్రపంచానికి ట్రంప్ లాంటి వారు మరింత మంది కావాలని ఆకాంక్షించింది. వచ్చే ఏడాది ఆయన పేరును నోబెల్ శాంతి బహుమతికి ప్రతిపాదిస్తామని తెలిపింది. ట్రంప్ సోమవారం ఇజ్రాయెల్‌లో పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే. ఆ దేశ ప్రధాని నెతన్యాహుతో కలిసి జెరూసలెంలోని చట్టసభకు వెళ్లారు. అక్కడ ఇజ్రాయెల్ చట్టసభ్యులు అగ్రరాజ్య అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికారు. కాల్పులు ఒప్పందం చేసినందుకు గానూ.. రెండున్నర నిమిషాలు పాటు లేచి నిలబడి చప్పట్లతో కృతజ్ఞతలు తెలియజేశారు.



**శాంతి బహుమతికి ట్రంప్ పేరు..**

అనంతరం స్పీకర్ అమిర్ ఒహనా మాట్లాడుతూ.. బందీల విడుదలకు కృషి చేసిన ట్రంప్‌ను యూదు ప్రజలు వేల సంవత్సరాల పాటు గుర్తుంచుకుంటారని కొనియాడారు. శాంతి స్థాపన కోసం ఆయన చేస్తున్నంతగా ఎవరూ చేయడం లేదని అన్నారు. దృఢ సంకల్పం, ధైర్యం ఉన్న ట్రంప్ లాంటి నేతలు ప్రపంచానికి మరింతమంది కావాలని అభిప్రాయపడ్డారు. నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ కంటే అర్హులు ఇంకెవరూ లేరని తెలిపారు. వచ్చే ఏడాది నోబెల్ పురస్కారం కోసం అన్ని దేశాలు ట్రంప్ పేరు ప్రతిపాదించేలా తాము కృషి చేస్తామన్నారు.

**ప్రపంచాన్ని కదిలించిన వ్యక్తి ట్రంప్**

అనంతరం నెతన్యాహు ప్రసంగిస్తూ ట్రంప్‌పై ప్రశంసలు కురిపించారు. ప్రపంచాన్ని ఇంత వేగంగా, దృఢనిశ్చయంతో కదిలించిన ట్రంప్ లాంటి వ్యక్తిని ఇంతవరకూ చూడలేదన్నారు. యుద్ధం ముగిసేలా గాజా ఒప్పందం చేసిన ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. శాంతి స్థాపన కోసం తామూ కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలిపారు. ట్రంప్ తప్పకుండా నోబెల్ శాంతి బహుమతి సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

**బహుమతిగా బంగారు పావురం**

అంతకుముందు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో ట్రంప్ కొంతసేపు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడికి నెతన్యాహు అపురూప కానుక ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి స్థాపన కోసం పాటుపడుతున్న ట్రంప్‌నకు బంగారు పావురాన్ని బహుమతిగా అందజేశారు. కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా హమాస్ తమ చెరలో ఉన్న బందీలను సోమవారం విడిచిపెట్టింది. ఇందుకు ప్రతిగా పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయెల్ విడుదల చేసింది. ఇక, రెండో దశ కాల్పుల విరమణ చర్చల కోసం ఈజిప్టులో చర్చలు జరగనున్నాయి. ఇందుకు నెతన్యాహుకు ఆహ్వానం లభించగా.. ముందస్తు కార్యక్రమాల దృష్ట్యా ఆయన హాజరుకావట్లేదు. ఈ చర్చల్లో ట్రంప్ పాల్గొననున్నారు.

## రెండో జాబితా విడుదల చేసిన పీకే..

బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ జన్ సురాజ్ పార్టీ అధ్యక్షుడు, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ఇవాళ మరో 65 మంది అభ్యర్థుల పేర్లతో రెండో జాబితాను విడుదల చేశారు. అయితే ఆయన ఏ స్థానం నుంచి పోటీ చేస్తారనే విషయంలో మాత్రం ఇంకా సస్పెన్స్ కొనసాగుతున్నది. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌పై బరిలో దిగనున్న రాఘోపూర్ నుంచి పోటీ చేస్తానని గతంలో పీకే ప్రకటించారు. అయితే ఇప్పటికే తన పార్టీ అభ్యర్థులతో రెండు జాబితాలు ప్రకటించిన ఆయన.. రాఘోపూర్ స్థానాన్ని మాత్రం ఇంకా ఏ జాబితాలో పెట్టలేదు. దాంతో ఆయన రాజకీయ వర్గాల్లో ఊహాగానాలకు తెరలేపారు. 'పీకే నిజంగా రాఘోపూర్ నుంచి బరిలో దిగుతారా..? లేదంటే అది ఆయన ఎన్నికల వ్యూహంలో భాగమా..? అని పలువురు చర్చించుకుంటున్నారు. జన్ సురాజ్ పార్టీ ఈరోజు 65 మంది అభ్యర్థులతో కూడిన రెండో జాబితాను విడుదల చేసింది. సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇస్తూ, అన్ని వర్గాలకు అవకాశం కల్పించినట్లు పార్టీ వెల్లడించింది. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు ఒకప్పుడు కంచుకోటగా ఉన్న హర్నాట్ స్థానం నుంచి కమలేశ్ పాశ్వాన్ అనే ఎస్సీ అభ్యర్థిని బరిలోకి దింపింది. ఈ సందర్భంగా పీకే మాట్లాడుతూ.. రెండో జాబితాతో కలిపి ఇప్పటివరకు మొత్తం 116 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినట్లు తెలిపారు.

## ఓటర్ల జాబితాల తారుమారుపై సిట్‌కు సుప్రీం నో



న్యూఢిల్లీ

గత ఎన్నికల్లో బెంగళూరు సెంట్రల్ సహా కర్ణాటకలోని లోక్‌సభ నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితాలను తారుమారుచేశారని.. దీనిపై మాజీ న్యాయమూర్తి సారథ్యంలో సిట్ ఏర్పాటుచేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. దీనిపై కేంద్ర ఎన్నికల కమిషన్(ఈసీ)ని ఆశ్రయించాలని సూచించింది. ప్రజాప్రయోజనం పేరుతో పిటిషన్ వేశారని.. దీనిపై విచారణకు తాము సానుకూలంగా లేమని స్పష్టంచేసింది. ప్రత్యామ్నాయ చట్టబద్ధమైన మార్గాలను అన్వేషించాలని హితవు పలికింది. ఈసీ, బీజేపీ కుమ్మక్కయ్యాయని.. బెంగళూరు సెంట్రల్ నియోజకవర్గంలో భారీగా దొంగ ఓట్లను చేర్చారని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ చేసిన ఆరోపణలను పిటిషనర్ తన వ్యాజ్యంలో ప్రస్తావించారు.

## బీహార్ ఎన్నికల వేళ సంచలనం..
## లాలూ, తేజస్వీకి బిగ్ షాక్

ఢిల్లీ: బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల వేళ ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ఐఆర్‌సీటీసీ కుంభకోణం కేసుకు సంబంధించి బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆయన సతీమణి రబ్రీ దేవి, తేజస్వీ యా దవ్‌లపై అభియోగాలు మోపాలని ఢిల్లీ కోర్టు సోమవారం ఆదేశించింది. అభియోగాలను నమోదు చేసింది. దీంతో కేసు విచారణ దశకు చేరుకుంది. ఈ స్కామ్‌లో లాలూ.. కుట్రకు పాల్పడ్డారని, తన పదవిని దుర్వినియోగం చేశారని కోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే ఈ కేసులో నిందితులపై అవినీతి, క్రిమినల్ కుట్ర, మోసం వంటి పలు అభియోగాలను ఖరారు చేశారు. కాగా, ఐఆర్‌సీటీసీ కేసులో లాలూ కుటుంబంపై సీబీఐ ఛార్జిషీట్ దాఖలు చేసింది. పూరి, రాంచీ హోటల్స్ కాంట్రాక్టుల్లో అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపించింది. ఇదంతా లాలూ ప్రసాద్ యాదవ్ కేంద్రమంత్రిగా ఉన్న సమయంలో జరిగిందని పేర్కొంది. 2017లో లాలూ కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసిన సీబీఐ, తాజాగా ఛార్జిషీట్ దాఖలు చేసింది. సీబీఐ ఆరోపణలతో ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఏకీభవించింది. అనంతరం, ఐఆర్‌సీటీసీ కేసులో అభియోగాలు నమోదు చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో లాలూ స్పందిస్తూ.. అభియోగాలు మోపినంత మాత్రాన దోషులం కాదు. విచారణను ఎదుర్కొంటామని వెల్లడించారు. కాగా, ఈ కేసు 2004 నుంచి 2009 వరకు లాలూ ప్రసాద్ యాదవ్ కేంద్ర రైల్వే మంత్రిగా ఉన్న కాలం నాటిది. రెండు ఐఆర్‌సీటీసీ హోటళ్ల నిర్వహణ కాంట్రాక్టులను సుజాత హోటల్స్ అనే ప్రైవేట్ కంపెనీకి ఇవ్వడంలో అక్రమాలు జరిగాయని దర్యాప్తు సంస్థ ఆరోపించింది. సీబీఐ చార్జిషీట్ ప్రకారం.. 2004–2014 మధ్య పూరి, రాంచీలోని బీఎన్ఆర్ హోటల్స్‌ను భారతీయ రైల్వేల నుంచి ఐఆర్‌సీటీసీకి బదిలీ చేయడంలో కుట్ర జరిగిందని, ప్రైవేట్ సంస్థలకు అనుకూలంగా నిబంధనలు మార్చినట్లు ఆరోపణలున్నాయి. ఈ హోటల్స్‌ను నిర్వహణ కోసం పాట్నాలో ఉన్న సుజాత హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు లీజుకు ఇచ్చారు. నిబంధనలు మార్చడం ద్వారా సుజాత హోటల్స్‌కు అనుకూలంగా టెండర్ ప్రక్రియను తారుమారు చేశారని సీబీఐ ఆరోపించింది. చార్జిషీట్‌లో ఐఆర్‌సీటీసీ గ్రూప్ మాజీ జనరల్ మేనేజర్లు వీకే అస్తానా, ఆర్‌కే గోయల్‌తో పాటు, సుజాత హోటల్స్ డైరెక్టర్లు, చాణక్య హోటల్ యజమానులు విజయ్ కొచ్చర్, వినయ్ కొచ్చర్‌ల పేర్లు కూడా ఉన్నాయి.

## మద్రాస్ హైకోర్టుకు మందలింపు



ఢిల్లీ: కరూర్ తొక్కిసలాట ఘటనపై సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌కు అప్పగిస్తూ సోమవారం ఆదేశాలు జారీ చేసింది నిస్సందేహంగా.. న్యాయసమ్మతమైన, పక్షపాతరహిత విచారణ అనేది పౌరుల హక్కు అని ఈ సందర్భంగా ద్విసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ క్రమంలో గతంలో మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను దేశ సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. కరూర్ తొక్కిసలాట ఘటనపై స్వతంత్ర దర్యాప్తు కోరుతూ టీవీకే పార్టీ వేసిన పిటిషన్‌ను విచారించిన సుప్రీం కోర్టు.. సీబీఐ విచారణకు ఆదేశించింది. అయితే ఈ విచారణను పర్యవేక్షించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలో ఇద్దరు ఐపీఎస్‌ల ఈ కమిటీలో ఉంటారని పేర్కొంది. ఈ కమిటీకి సీబీఐ ఎప్పటికప్పుడు దర్యాప్తు నివేదికను అందించాల్సి ఉంటుంది. సెప్టెంబర్ 27వ తేదీన కరూర్‌లో జరిగిన టీవీకే ర్యాలీలో తొక్కిసలాట జరిగి 41 మంది మృతి చెందారు. ఈ ఘటనపై తమిళనాడు ప్రభుత్వం తొలుత రిటైర్డ్ జడ్జి అరుణా జగదీశన్‌తో దర్యాప్తునకు ఆదేశించింది. ఈ కమిటీ మూడు నెలల్లో నివేదికను సమర్పించనుంది. అయితే ఈ కేసులో కుట్ర కోణం ఉందంటూ టీవీకే మొదటి నుంచి వాదిస్తోంది. ఈ క్రమంలో మద్రాస్ హైకోర్టును ఆశ్రయించగా ఊరట దక్కలేదు. దీంతో సుప్రీం కోర్టును ఆశ్రయించగా.. జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన ధర్మాసనం సీబీఐ విచారణకు లైన్ క్లియర్ చేసింది. అదే సమయంలో.. మద్రాస్ హైకోర్టును సుప్రీం కోర్టు మందలించింది. తమిళనాడులో రాజకీయ పార్టీల ర్యాలీలు, సభల కోసం ఒక ప్రామాణిక విధానాన్ని రూపొందించాలనే అభ్యర్థనతో టీవీకే పిటిషన్ వేస్తే.. మద్రాస్ హైకోర్టు మధురై బెంచ్(సింగిల్ బెంచ్) ఆ పార్టీ, ఆ పార్టీ అధినేత విజయ్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. దీనిని సుప్రీం కోర్టు ధర్మాసనం తీవ్రంగా తప్పుబట్టింది. అంతేకాదు.. విచారణ జరపకుండానే ఐపీఎస్ అధికారి అస్రా గార్గ్ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(%హ×ు%) ఏర్పాటు చేయడం కూడా పిటిషన్ పరిధిని మించి వెళ్లడమేనని, పైగా డివిజనల్ బెంచ్‌లో ఉండగా సింగిల్ బెంచ్ అలాంటి ఆదేశాలు ఎలా ఇవ్వగలిగింది? అనే అభ్యంతరాలను సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం వ్యక్తం చేసింది.

# కాంగ్రెస్‌ను ఓడిస్తేనే ప్రజలకు గ్యారంటీలు

-మొదటిపేజీ తరువాయి
ప్రసంగించారు. హైదరాబాద్ నగరాన్ని 'హైడ్రా'బాద్‌గా మార్చి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అభివృద్ధిని దెబ్బతీసిందని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ రూపొందించిన బాకీ కార్డులను ఇంటింటికి పంపిణీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా ఓట్‌చోరీ అంటుంటే.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఆ పార్టీయే ఓట్‌చోరీకి పాల్పడిందని విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో 20 వేల దొంగ ఓట్లను చేర్చిందని ఆరోపించారు.

**ఇదే మోకా..**
బీఆర్ఎస్ కార్యకర్తల కసి, పట్టుదల, తపన పార్టీ విజయానికి నాంది కావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. 'కాంగ్రెస్ పాలనపై ఆగ్రహంతో ఉన్నవారు సీఎం రేవంత్‌రెడ్డిని తిట్టరాని తిట్లు తిడుతున్నారు. ధోకా తిన్న తెలంగాణకు ఇవాళ మోకా వచ్చింది. ప్రతి ఇంటికి వెళ్లి నిజం చెప్పాలి. గులాబీ జెండా రెపరెపలాడాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసపోయిన ప్రతి ఒక్కరినీ కలిసి బాకీ కార్డులు పంచాలి'అని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ వృద్ధులకు రూ.48 వేలు, పెళ్లి అయిన ఆడబిడ్డలకు తులం బంగారం, మహాలక్ష్మి కింద మహిళలకు రూ.40 వేల చొప్పున బాకీ ఉందని అన్నారు. బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా ఇవ్వడం లేదని కేటీఆర్ ఆరోపించారు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, అందులో కనీసం 5 శాతం ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు.

**జూబ్లీహిల్స్‌లో కొడితేనే ఆరు గ్యారంటీలు వస్తాయి**
ఆటో డ్రైవర్లు మొదలుకొని బస్ డ్రైవర్ల వరకు అందరి చూపు ఇప్పుడు జూబ్లీహిల్స్ ఎన్నికల వైపే ఉందని కేటీఆర్ అన్నారు. 'ఆటోడ్రైవర్లకు సంక్షేమ బోర్డులు పెడతామన్నారు. ఇంతవరకు అతీగతీ లేదు. ఇందిరమ్మ రాజ్యమంటే ఇళ్లు కూలగొట్టడమా? ఎంతో మంది నిరుపేదలను కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డున పడేసింది. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు కళ్లు బైర్లు కమ్మేలా కొడితేనే 6 గ్యారంటీలు వస్తాయి. కాంగ్రెస్ గెలిస్తే ఏమీ ఇవ్వకున్నా గెలిచామని, ప్రజలు తనకే ఓట్లు వేస్తారని సీఎం రేవంత్ అనుకుంటారు'అని కేటీఆర్ పేర్కొన్నారు. గలీజ్ మాటలు మాట్లాడే ముఖ్యమంత్రిని, ఇంత



దివాళాకోరు సీఎంను ఎక్కడా చూడలేదని కేటీఆర్ ధ్వజమెత్తారు.

**సునీత గెలుపు ఖాయం: హరీశ్‌రావు**
కాంగ్రెస్ ప్రభుత్వం బస్తీ దవాఖాన వైద్యులకు జీతాలు కూడా చెల్లించలేని దుస్థితిలో ఉందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. 'అధికారం చేపట్టిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలుచేస్తామని కాంగ్రెస్ నాయకులు వాగ్దానం చేశారు. ఏళ్లు గడుస్తున్నా నెరవేర్చలేదు. ఉప ఎన్నికల్లో మాగంటి సునీత గెలుపు ఖాయమే. భారీ మెజారిటీ కోసమే మేమంతా ప్రయత్నం చేస్తున్నాం. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచిన దివంగత మాగంటి గోపీనాథ్.. నియోజకవర్గ అభివృద్ధితో తనకంటు ప్రత్యేక ముద్ర వేసుకున్నారు.
ఆయన ఆశయాలు నేరవేర్చాలన్నా, కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలన్నా బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి'అని హరీశ్‌రావు కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, నేతలు వద్దిరాజు రవిచంద్ర, తలసాని శ్రీనివాస్‌యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కౌశిక్ రెడ్డి, వేములు ప్రశాంత్‌రెడ్డి, ముఠా గోపాల్, మల్లారెడ్డి, వివేకానంద్‌గౌడ్, సుధీర్ రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్ రావు, దాసోజు శ్రవణ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, రెడ్యానాయక్, శ్రీనివాస్‌గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, దాస్యం విజయ్ భాస్కర్, రావుల శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సునీత కంటతడి.. ఓదార్చిన సబిత**
ఎస్పీఆర్ హిల్స్‌లో సోమవారం నిర్వహించిన జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ అభ్యర్థి, దివంగత మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఆమె ప్రసంగిస్తున్న సమయంలో తన భర్తను తలుచుకుని కన్నీరు పెట్టుకున్నారు. దీంతో ఒక్కసారిగా వేదికపై ఉన్న నాయకులు మౌనంగా ఉండిపోయారు. పక్కనే ఉన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సునీతను ఓదార్చారు.

# నిండా ముంచిన వాన

-మొదటిపేజీ తరువాయి
చంద్రుగొండలో పిడుగుపాటుకు రెండు గేదెలు మృతిచెందాయి. మహబూబాబాద్, కేసముద్రం వ్యవసాయ మార్కెట్లలో ఆరబెట్టిన మక్కలు, బయ్యారం, గూడూరు మండలాల్లో రోడ్లవెంట, చెలకల వద్ద ఆరబోసిన మక్కలు తడిసిపోయాయి. మరిపెడ, కురవి, కేసముద్రం, గూడూరు, దంతాలపల్లి మండలాల్లో వరి, పత్తి పంటలు నీట మునిగాయి. మహబూబాబాద్ పట్టణ సమీపంతో పాటు డోర్నకల్‌లో మున్నేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఏజెన్సీలోని కొత్తగూడలో వాగులు ఉరకలేస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. గార్ల సమీపంలో పాకాల యేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. కురవి, సీరోలు మండలాల్లోనూ వాగులు, వంకల ఉధృతితో రాకపోకలు నిలిచిపోయాయి. హనుమకొండ జిల్లా కటాక్షపూర్ చెరువు మత్తడి జాతీయ రహదారి 163పైకి నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

**యాదాద్రి, భద్రాద్రి జిల్లాల్లోనూ బీభత్సం**
యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండలో అత్యధికంగా 19 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. పత్తి, వరి పంటలకు తీరని నష్టం వాటిల్లింది. సుమారు 500 ఎకరాల్లో పత్తి చేలు దెబ్బతిన్నాయి. పలు మార్కెట్ యార్డుల్లోని ధాన్యం కొట్టుకుపోయింది. ఆయా మండలాల్లో వాగులు ఉధృతంగా పారుతున్నాయి. నక్కలగూడెంలో కోళ్ల ఫారంలోకి భారీగా వరద నీరు చేరి.. 6 వేల బ్రాయిలర్ కోళ్లు మృతి చెందాయి. అలాగే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లావ్యాప్తంగా ఉరుములు, మెరుపులతో మొదలైన వాన సోమవారం ఉదయం వరకూ కొనసాగింది. ఈ వానతో వాగులు నిండి లోలెవల్ చప్టాలపైకి వరద చేరడంతో పలుచోట్ల రాకపోకలు నిలిచిపోయాయి. పాల్వంచ మండలం కిన్నెరసాని జలాశయానికి వరద పోటెత్తి గరిష్ట స్థాయికి చేరడంతో.. ఐదు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు కూడా భారీగా వరద రావడంతో 25 గేట్లకు 11 ఎత్తి నీరు విడుదల చేస్తున్నారు. పలుచోట్ల పత్తి చేన్లలో నీరు చేరగా, వరి పొలాలు కూడా దెబ్బ తిన్నాయి. ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాల్లోనూ ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు వర్షం కురిసింది.

# శ్రీరాంపూర్ ఓసీకి 'మట్టి' కొట్టారు

శ్రీరాంపూర్

శ్రీరాంపూర్ ఓపెన్ కాస్టు గని తీవ్ర సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోంది. ఓబీ(మట్టి) పనులు చేసే రెండు కాంట్రాక్ట్ సంస్థలు ఒక దాని తర్వాత ఒకటి చేతులెత్తేశాయి. దీంతో మట్టి వెలికితీత పనులు నిలిచిపోయాయి. ఈ ప్రభావంతో బొగ్గు ఉత్పత్తి ఆగిపోయింది. గని ఏర్పడిన నాటినుంచి ఇలాంటి పరిస్థితి ఎన్నడూ రాలేదని అధికారులు పేర్కొంటున్నారు.

**రెండు సంస్థలకు ఓబీ పనులు**
శ్రీరాంపూర్ ఓసీలో ఓబీ వెలికితీత టెండర్‌ను సీఆర్ఆర్, జీవీఆర్ సంస్థలు దక్కించుకున్నాయి. నాలుగేళ్లు నిర్దేశిత ఓబీ వెలికి తీసేలా ఒప్పందం చేసుకున్నాయి. 2022 డిసెంబర్ 1 నుంచి సీఆర్ఆర్ సంస్థ పనులు చేపట్టింది. 2023 అక్టోబర్ 1 నుంచి జీవీఆర్ సంస్థ పనులు ప్రారంభించింది. సీఆర్ఆర్ సంస్థ 720 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తీయాల్సి ఉండగా, అక్టోబర్ 1 వరకు కేవలం 360 లక్షల క్యూబిక్ మీటర్లు మాత్రమే వెలికితీసింది. జీవీఆర్ సంస్థ 495 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తీయాల్సి ఉండగా, 220 లక్షల క్యూబిక్ మీటర్లు మాత్రమే తీసింది.

**లాస్ వస్తుందని....**
ఈ రెండు సంస్థలు తమకు నష్టం వస్తుందని అర్ధంతరంగా పనులు నిలిపివేశాయి. సీఆర్ఆర్ సంస్థ ఆగస్టు 27 నుంచి, జీవీఆర్ సంస్థ అక్టోబర్ 1 నుంచి పనులు చేయడం లేదు. టెండర్ ప్రకారం నాలుగేళ్ల కాలానికి నిర్దేశించిన ఓబీ తీయాల్సి ఉండగా, తమతో ఇక కాదని చేతులెత్తేశాయి. జీవీఆర్ సంస్థ ముందుగా నోటీసులు ఇచ్చి పనులు నిలిపివేయగా, సీఆర్ఆర్ సంస్థ చెప్పా పెట్టకుండానే పనులు నిలిపివేసింది. ఈ సంస్థకు సింగరేణి యాజమాన్యం పలుమార్లు నోటీసులు ఇచ్చింది. ఇస్తే ఇదిగో వస్తాం.. చేస్తాం.. అంటూ తప్పించుకున్నారు. చేసేది లేక యాజమాన్యం సీఆర్ఆర్‌ను టెర్మినేట్ చేసేలా నోటీసులు ఇచ్చింది.

**కంపెనీలపై ఫెనాల్టీల భారం**
రెండు సంస్థలకు సింగరేణి యాజమాన్యం రూ. 84 కోట్ల జరిమానా విధించింది. ఇందులో సీఆర్ఆర్



సంస్థకు రూ.57 కోట్లు, జీవీఆర్ సంస్థకు రూ. 27 కోట్ల ఫెనాల్టీ వేసింది. పనులు నిలిపివేయడానికి జరిమానా కూడా కారణమని తెలుస్తోంది.

**రోజుకు 12 వేల టన్నుల ఉత్పత్తికి ఆటంకం నష్టం**
ఓబీ సంస్థల నిర్వాహకంతో శ్రీరాంపూర్ ఓసీలో రోజుకు 12 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. ఈ కారణంగా సంస్థ రోజుకు రూ.కోటి వరకు నష్టపోతోంది. టెండర్ సమయంలో అధికారులు ఓబీ సంస్థల సామర్థ్యాన్ని అంచనా వేయకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఓబీ సంస్థలు చేతులు ఎత్తేయడంతో సింగరేణి సొంతంగా ఓబీ పనులు చేపడుతోంది. సంస్థ ఉద్యోగులతో 3 షావల్స్‌తో ఓబీ వెలికి తీస్తున్నా.. రోజుకు కనీసం 5 వేల క్యూబిక్ మీటర్ల కూడా తీయలేకపోతోంది. మరోవైపు కాంట్రాక్టర్‌తో ఓబీ తీస్తే క్యూబిక్ మీటర్‌కు రూ.135 ఖర్చు అయితే నేడు కంపెనీ ఇందుకు రూ.400 ఖర్చు చేయాల్సి వస్తోంది. ఓసీలో ఏప్రిల్ 1 నుంచి అక్టోబర్ 1 వరకు 16.09 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాల్సి ఉండగా, 14.58 లక్షల టన్నులు మాత్రమే వెలికితీశారు. 83 శాతం లక్ష్యాన్నే సాధించారు. సమస్య పరిష్కరించి ఓబీ, బొగ్గు ఉత్పత్తి పెంచకుంటే సంస్థ తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది.

**నిత్యం ఆందోళనలు....**
ఇదిలా ఉంటే సీఆర్ఆర్ కాంట్రాక్టు సంస్థ నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు నిత్యం ఆందోళనలు చేస్తున్నారు. కార్మికులకు రూ.4 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది. దీంతో వారు వాహనాల నిలిపివేత, ఆత్మహత్యాయత్నాలు, అధికారులు ఘెరావ్‌లతో గని ఉద్రిక్తంగా మారింది. వేతనాలు చెల్లించకుంటే గనిని పూర్తిగా మూసేస్తామని హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం పోలీసుల పహారాలో ఓసీ నడుస్తోంది. వేతనాలు చెల్లించకుంటే మరో రెండు రోజుల్లో అధికారుల కార్యాలయాలకు తాళం వేస్తామని కార్మికులు అల్టిమేటం ఇచ్చారు.

**కొత్త టెండర్లు పిలిచాం....**
జీవీఆర్ సంస్థ స్థానంలో మరో సంస్థ కోసం కొత్త టెండర్ పిలిచాం. రెండు మూడు నెలల్లో పనులు మొదలవుతాయి. ఇక సీఆర్ఆర్ ఇష్యూ కూడా సెటిల్ చేసి, దానికి కూడా టెండర్ పిలుస్తాం. ఈ విషయమై ఉన్నతాధికారులతో చర్చిస్తున్నాం. రెండు టెండర్లు పూర్తయితే పనులు పంజుకుంటాయి. అప్పటి వరకు కంపెనీ ఆధ్వర్యంలో ఓబీ వెలికితీస్తూ వీలైనంత బొగ్గు ఉత్పత్తి చేస్తాం.

## సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

-మొదటిపేజీ తరువాయి
కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆస్పత్రులను హాస్టళ్లతో అనుసంధానించాలని చెప్పారు. హాస్టళ్లలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, అత్యవసర సమయాల్లో వైద్యులు విద్యార్థులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు తరచూ హాస్టళ్లను సందర్శించి విద్యార్థులకు మెరుగైన సేవలు అందేలా చూడాలని ఆదేశించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టళ్లకు స్కాలర్‌షిపలు, సిబ్బంది జీతాలు, డైట్ చార్జీలు, నిర్మాణ, ఇతర ఖర్చులు, బకాయిల చెల్లింపు, హాస్టళ్ల నిర్వహణకయ్యే నెలవారీ ఖర్చులు, బకాయిల చెల్లింపునకు అవసరమైన మొత్తానికి సంబంధించిన ప్రణాళికను సమర్పించాలని సీఎస్ రామకృష్ణారావు, సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సవ్యసాచి ఘోష్‌లకు సీఎం సూచించారు. హాస్టళ్ల కోసం కేంద్ర ప్రాయోజిత పథకాల నుంచి నిధులను సమీకరించాలని, వాటికి అవసరమైన రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. 24 గంటలూ ఆన్‌లైన్‌లో వైద్యులు అందుబాటులో ఉండేలా హాట్‌లైన్ ఏర్పాటు చేయాలన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవడానికి ఎడ్‌టెక్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. హాస్టల్ విద్యార్థులకు అందించే సేవలను సోషల్ మీడియా ద్వారా తెలియజేయాలని, ఉద్దేశపూర్వకంగా చేసే తప్పుడు ప్రచారాన్ని అడ్డుకోవాలని చెప్పారు. వీటన్నింటికీ అవసరమైన యాప్‌లను రూపొందించాలన్నారు. సమీక్షకు ముందు సవ్యసాచి ఘోష్ హాస్టళ్లలోని పరిస్థితులపై ప్రజెంటేషన్ ఇచ్చారు.

## 90 రోజుల్లో పనులయ్యేలా ప్రణాళికలు

-మొదటిపేజీ తరువాయి
అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, దాదాపు రూ.251 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు వివరించారు. గత ప్రభుత్వాలు జాతర సందర్భాల్లో మాత్రమే నిధులు కేటాయించేవని, తాత్కాలిక పనులతో ప్రజాధనం వృథా అయ్యేదని ఆక్షేపించారు. ఆ విధానానికి స్వస్తి పలుకుతూ శాశ్వత ప్రాతిపదికన పనులు చేపడుతున్నట్లు చెప్పారు. గిరిజన సంస్కృతి, ఆచారాల ప్రకారమే పనులు చేపడతామని, రోడ్ల విస్తరణలో స్థానికుల నివాస గృహాలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతున్నామని వివరించారు.

**నాపై ఫిర్యాదు చేసే అవకాశమే ఉండదు..**
మేడారం అభివృద్ధి పనుల్లో జోక్యం చేసుకుంటున్నారని, సొంత సంస్థకు కాంట్రాక్టు దక్కేలా ప్రయత్నిస్తున్నారని అధిష్ఠానానికి ఫిర్యాదు వెళ్లినట్లు ప్రచారం జరుగుతున్న అంశాన్ని విలేకరులు ప్రస్తావించగా..పొంగులేటి స్పందించారు. తనపై ఫిర్యాదు చేసి ఉంటారనే విషయాన్ని తాను నమ్మడం లేదన్నారు. 'అసలు నాపై ఫిర్యాదు చేసే అవకాశమే లేదు. సీఎం ఆదేశించిన పనులను నేను, మంత్రులు సురేఖ, సీతక్క కలిసి పూర్తి చేసేలా ముందుకెళ్తున్నాం. నా కాంట్రాక్టు కంపెనీలు రూ.60 కోట్లు, రూ.70 కోట్ల పనుల టెండర్ల కోసం తాపత్రయపడేవి కావనే విషయం అందరికీ తెలుసు. అందుకు భిన్నంగా ఎవరైనా ఆలోచిస్తే అది అభూత కల్పన, అపోహే అవుతుంది. అందుకే నాపై ఫిర్యాదు అంటూ మీడియాలో వస్తున్న కథనాలపై స్పందించడం లేదు' అని పేర్కొన్నారు.

## సుప్రీంలో సానుకూల తీర్పు ఆశిస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి
పరిశీలిస్తున్నారని తెలిపారు. ఏ క్షణమైనా పిటిషన్ దాఖలు చేస్తామని స్పష్టం చేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను సోమవారం ఢిల్లీలోని ఆయన నివాసంలో కలిసి మహేశ్ గౌడ్ పరామర్శించారు. అనంతరం తెలంగాణభవన్‌లోని శబరి బ్లాకులో మీడియాతో మాట్లాడారు. ఖర్గే పూర్తిగా కోలుకున్నారని, ఎంతో ఉత్సాహంగా మాట్లాడారని తెలిపారు. అలాగే, ఇటీవల రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలు, బీసీ రిజర్వేషన్ల అంశం, సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసే విషయం సహా అన్నింటిపై చర్చించామని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో హైకోర్టులో మాదిరే.. రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కాంగ్రెస్ సీనియర్ నేతలు సైతం సుప్రీంకోర్టులో ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేసే అవకాశముందన్నారు.సుప్రీంకోర్టులో సానుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నామని చెప్పారు. మంత్రుల మధ్య విభేదాలు చిన్న సమస్యని, కాంగ్రెస్ కుటుంబంలో అంతరాలు ఏర్పడితే కూర్చుని మాట్లాడుకుంటామన్నారు. చిన్న, చిన్న విషయాల్లో సమాచార లోపంతోనే స్పర్థలు నెలకొంటున్నాయని, అన్నింటినీ సామరస్యంగా పరిష్కరించుకుంటామని స్పష్టం చేశారు.

**డీసీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తులివ్వండి..**
జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ) అధ్యక్ష పదవిని ఆశిస్తున్న పార్టీ సీనియర్ నాయకులు ఆయా జిల్లాల్లో పర్యటిస్తున్న ఏఐసీసీ పరిశీలకులను కలిసి దరఖాస్తులు ఇవ్వాలని మహేశ్‌గౌడ్ ఓ ప్రకటనలో సూచించారు. డీసీసీ అధ్యక్షుల ఎంపికలో ఏఐసీసీ నాయకత్వం కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిందని, సమర్థ నాయకత్వానికే పట్టం కట్టనుందని వెల్లడించారు. ఇక ముందు డీసీసీ అధ్యక్షులు పార్టీలో ప్రత్యేక భూమికను పోషించనున్నారన్నారు. టీపీసీసీ, ఇతర ముఖ్య సమావేశాలకు వీరు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరవుతారని.. వచ్చే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలోనూ కీలక పాత్ర పోషించనున్నారని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి ఎంఐఎం వ్యక్తే



హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న వ్యక్తి గతంలో ఎంఐఎం నుంచి పోటీ చేశారని, ఈసారి హస్తం గుర్తుతో బరిలో దిగుతున్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు ఆరోపించారు. సోమవారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఖమ్మంకు చెందిన డాక్టర్ కాసాని మారుతి, లండన్‌లో నివాసం ఉండే ఎన్నారై శశి తదితరులు భాజపాలో చేరారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు వారికి పార్టీ కండువా కప్పి, ప్రాథమిక సభ్యత్వం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పైనే అందరూ దృష్టిసారించారు. భాజపా అభ్యర్థిని మంగళవారం ప్రకటిస్తాం. ఇప్పుడున్న పరిస్థితుల్లో జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పోటీ చేస్తుందా? లేక మజ్లిస్ పోటీ చేస్తుందా అనేది తెలియడం లేదు. ఎంఐఎం మద్దతుతో కాంగ్రెస్ గెలవాలని చూస్తోంది. జూబ్లీహిల్స్‌లో భాజపాను ప్రజలు గెలిపించాలి" అని రామచందర్‌రావు కోరారు. పార్టీ లైన్ దాటి ఇష్టారీతిన మాట్లాడితే ఊరుకునేది లేదని రామచందర్‌రావు పార్టీ నేతలను లేఖలో హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపా మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంటుందని రామచందర్‌వు విశ్వాసం వ్యక్తం చేశారు. సోమవారం నాటికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకుని వంద రోజులు పూర్తయిన సందర్భంగా ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

**చిరంజీవిని కలిసిన రామచందర్‌రావు**
సినీనటుడు చిరంజీవిని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. చిరంజీవి హైదరాబాద్‌లో ఓ షూటింగ్‌లో ఉండగా.. తన కుటుంబ సభ్యులతో వెళ్లి ఆయన్ను కలిసినట్లు 'ఎక్స్'లో పేర్కొన్నారు.

## బిజినెస్

### అమెరికా అప్పులు తీర్చుకునేందుకే..
### బంగారం ధరను అంతగా పెంచేస్తుందా!



ప్రపంచ మార్కెట్‌లో ఇటీవల బంగారం ధర అనూహ్యంగా పెరిగిపోయింది. ఇలా రికార్డు స్థాయిలో పెరగడం ఒక అద్దంకి ప్రణాళికా లేదా అమెరికా రుణ సంక్షోభాన్ని అధిగమిం చడానికి ఒక రహస్య నాటకమా అన్న షాడో థియరీ ప్రచారంలో ఉంది.ప్రస్తుత మార్కెట్ ధరతో లెక్క కడితే అమెరికాలో బంగారం పుస్తక విలువ 11 బిలియన్ డాలర్ల నుంచి ఒక ట్రిలియన్ డాలర్‌కు పెరుగుతుంది. ఈ పెరుగుదలతో అమెరికా సులభంగా తన అప్పులు తీర్చేయవచ్చు. దీంతో ఆ దేశానికి ఇప్పుడు కొత్త అప్పులు చేయాల్సిన అవసరం లేకుండా, ఆస్తుల అమ్మకాలు జరపకుండా ఆకస్మిక లాభం చేకూరుతుందని ఆర్థికవేత్తలు అంటున్నారు. లింక్డ్ ఇన్‌లో వచ్చిన ఒక పోస్ట్ ప్రకారం 1970 నుంచి చూస్తే బంగారం రాబడి 649 రెట్లు ఉంది. ఈ లోహం ఇటీవలి పెరుగుదలకు నిజమైన కారణమేమిటనే లోతైన చర్చకు దారి తీసింది. పెరుగుతున్న రుణాన్ని భర్తీ చేయడానికి అమెరికా తన బంగారు నిల్వలను తిరిగి అంచనా వేయడానికి సిద్ధమవుతుండవచ్చు అన్న సిద్ధాంతం ప్రచారంలో ఉంది. అమెరికా ఇప్పటికీ తన బంగారాన్ని ఫెడరల్ రిజర్వ్ పుస్తకాలలో 1970లో నిర్ణయించిన ఔన్స్‌కు కేవలం 42.22 డాలర్ల ప్రకారం (ప్రస్తుతం 3,000 డాలర్లు) మాత్రమే నమోదు చేసిందని సీనియర్ సలహాదారు ఆసిన్ గుప్తా తెలిపారు. అయితే బంగారం 10 రెట్లు పెరిగిన ప్రకారం లెక్క వేసినా అమెరికా ట్రిలియన్ డాలర్ల రుణాన్ని తుడిచిపెట్టేస్తుందని ఆశిష్ యూ అనే మరో ఆర్థిక నిపుణుడు తెలిపాడు. అయితే ఇది డాలర్ పతనానికి దారి తీస్తుందని, ద్రవ్యోల్బణం ఆకాశాన్ని అంటుతుందని హెచ్చరించారు. ఈ వాదనను మరో ఆర్థిక వేత్త సేనుగుప్తా ఖండించారు. బంగారం బలపడితే డాలర్ కూడా బలంగా ఉంటుందని ఆయన అన్నారు.

### ఎన్‌ఎస్‌ఈపై 40 కోట్ల సైబర్‌దాడులు



నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్‌ఎస్‌ఈ) పై రోజూ దాదాపు 15- 17 కోట్ల సైబర్ దాడులు జరుగుతున్నాయని ఎన్‌ఎస్‌ఈ సీనియర్ అధికారి తెలిపారు. రోజూ ఇంత భారీ సంఖ్యలో దాడులను సమర్థంగా ఎదుర్కోవడం సవాలే అయినా, సమర్థంగా తిప్పికొడుతున్నట్లు పేర్కొన్నారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఒక రోజులో 40 కోట్ల సైబర్ దాడులను ఎదుర్కొన్నట్లూ ఆయన వెల్లడించారు. ఒక రోజులో ఎదురైన సైబర్ దాడుల్లో ఇప్పటి వరకు ఇదే అత్యధికమని వివరించారు. సైబర్‌దాడులను ఎదుర్కునేందుకు ప్రత్యేకంగా నియమితులైన సైబర్ వారియర్స్.. రోజంతా ఎన్‌ఎస్‌ఈ వ్యవస్థలను కాపాడుతూ ఉంటారని వెల్లడించారు. ఎంత భారీగా సైబర్‌దాడులు జరిగినా, సిబ్బంది అప్రమత్తత.. అధునాతన వ్యవస్థలు - సాంకేతికత కారణంగా ఎన్‌ఎస్‌ఈ కి ఎటువంటి నష్టం చోటుచేసుకోలేదని తెలిపారు. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సహాయంతో దాడులను సైబర్ వారియర్స్ తిప్పికొడుతున్నారని వెల్లడించారు. తన కార్యకలాపాలు సురక్షితంగా ఉండటం కోసం ఎన్‌ఎస్‌ఈ బలమైన సైబర్ సెక్యూరిటీ ప్రమాణాలను రూపొందించి, అమలు చేస్తోందని తెలిపారు. ఎన్‌ఎస్‌ఈ అకాడమీ ద్వారా సైబర్ సెక్యూరిటీ ఫండమెంటల్స్ ప్రోగ్రామ్‌లో శిక్షణ కూడా నిర్వహిస్తోందని వెల్లడించారు.

# అభివృద్ధికి చిహ్నంగా ముందుకెళ్తోన్న రియల్ ఎస్టేట్

రాష్ట్రంలో అభివృద్ధికి చిహ్నంగా రియల్ ఎస్టేట్ ముందుకు వెళ్తొందని, కేంద్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనను చాలా కీలకంగా ముందుకు తీసుకెళ్తొందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో రోడ్ల అభివృద్ధికి రూ. లక్ష 80వేల కోట్ల చేస్తున్నామన్నారు. మన దేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన ఉండాలని ప్రధాని నరేంద్రమోడీ కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఆదివారం నేషనల్ రియల్ ఎస్టేట్ మెంట్ కౌన్సిల్ (నారెడ్కో) తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో హైటెక్స్ లో నిర్వహిస్తున్న 15వ నారెడ్కో తెలంగాణ ప్రాపర్టీ షో ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 2047 లక్ష్యంగా పెట్టుకుని అభివృద్ధి చెందిన దేశాల వరుసలో మన దేశం ఉండాలని పేర్కొన్నారు. దేశంలో ప్రతి శాఖకు మౌలిక సదుపాయాల కల్పనకు బడ్జెట్లో అత్యధిక కల్పన చేస్తున్నామ న్నారు. ప్రపంచంలో 4వ ఆర్థిక ఎకనామిగా అభివృద్ధి చెందుతున్నామని, ప్రధాని నరేంద్ర మోడీ సంస్కరణలు లేకుండా అభివృద్ధి పనులు చేయమని పేర్కొంటున్నారని తెలిపారు. 331 లక్షల కోట్లకు మన దేశ జిడిపి పెరిగిందని, 20 మంది ప్రజలు దారిద్ర్య రేఖ నుంచి బయటకు వచ్చారని తెలిపారు. అవినీతి లేని పాలన మోడీ అందిస్తున్నారని, గతంలో ఎన్నడూ లేని విధంగా ధరలు తగ్గించారని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ సెక్టార్లో రెరా యాక్ట్ మైల్ స్టోన్గా ఉపకరిస్తుందని, జిఎస్టి స్లాబ్ తగ్గడంతో రియల్ ఎస్టేట్కు బాగా లాభం జరిగిందని పేర్కొన్నారు. 2024-25లో రియల్ ఎస్టేట్, వృత్తిపరమైన సేవల రంగం 15.4 శాతం వృద్ధి రేటును నమోదు చేసింది. 11.97 శాతం వృద్ధి రేటుతో నిర్మాణ రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ.80వేల కోట్లకు పైగా సమకూర్చింది. స్టేట్ సర్వీసెస్ జీఎస్ డీపీలో ఈ రెండు రంగాల వాటానే 24.9 శాతంగా ఉంది అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు.



హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాల పరిధిలో 2024 సెప్టెంబర్ లో రూ.2820 కోట్ల విలువైన 4903 ఇళ్ల రిజిస్ట్రేషన్ జరిగింది. ఈ ఏడాది సెప్టెంబర్ లో రూ.4804 కోట్ల విలువైన 6612 ఇళ్ల రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయి. ఇది 35 శాతం అధికం. విలువలో వార్షిక వృద్ధి 70 శాతంగా నమోదయ్యింది. ఇవి కేవలం గణాంకాలు కాదు, రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుదేలయ్యిందంటూ మాపై దుష్ప్రచారం చేస్తున్న వారికి ధీటైన సమాధానాలు అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సెప్టెంబర్ లో రూ. కోటి పైన విలువైన ఆస్తుల రిజిస్ట్రేషన్లలో 151 శాతం పెరుగుదల ఉంది. మొత్తం విక్రయాల్లో విలువ పరంగా వీటి వాటానే 53 శాతం అని చెప్పారు. భారత్లో వ్యవసాయం తర్వాత ఎక్కువ మంది రియల్ ఎస్టేట్ రంగంలోనే ఉపాధి పొందుతున్నారు. అయితే అభివృద్ధి చెందిన దేశాల జీడీపీలో స్థిరాస్తి రంగ వాటా సగటున 10 శాతం 15 శాతం కాగా.. చైనాలో అత్యధికంగా 23 శాతం నుంచి 25 శాతం వరకుంది. మన దేశంలో ఇది 6 శాతం నుంచి 8 శాతమే. ఇది మరింత పెరగాల్సిన అవసరముంద్ది అని అభిప్రాయపడ్డారు.

### భారత మార్కెట్‌లో టాటా మోటార్స్ హవా!



దేశీయ ప్రముఖ ఆటో మొబైల్ దిగ్గజం టాటా మోటార్స్ భారత ఆటోమొబైల్ రంగంలో తాజాగా ఓ మైలురాయి సాధించింది. ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో కంపెనీ చరిత్రలో ఎప్పుడూ లేనంతగా రిటైల్ అమ్మకాలతో సరికొత్త రికార్డును నెలకొల్పింది. ఇదే సమయంలో మార్కెట్‌లో ఇప్పటికే కీలక స్థానంలో ఉన్న మారుతీ సుజుకీ తన ఆధిపత్యాన్ని మరింత చాటగా.. హ్యుందాయ్, కియా వంటి ఇతర కంపెనీలు అమ్మకాల్లో వెనుకబడ్డాయి. వాహన్ పోర్టల్ విడుదల చేసిన లెక్కల ఆధారంగా ఈ సమాచారం వెల్లడైంది. స్పష్టంగా చెప్పాలంటే సెప్టెంబర్‌లో టాటా మోటార్స్ 40,594 కార్లను విక్రయించింది. అందులోనూ నెక్సాన్ మోడల్ విపరీతంగా డిమాండ్ ఉన్నది. ఈ ఒక్క మోడల్‌నే 22,500 యూనిట్లకుపైగా అమ్ముడయ్యింది. కంపెనీ మార్కెట్ వాటా 11.52 శాతం నుంచి 13.75 శాతానికి పెరిగింది. ఇదిలా ఉంటే.. ప్యాసింజర్ వాహనాల్లో మారుతీ సుజుకీ దూసుకెళ్లింది. మొత్తం 1,23,242 యూనిట్లు విక్రయించి, మార్కెట్‌లో 41.17 శాతం వాటాను సొంతం చేసుకుంది. గతేడాదితో పోలిస్తే సంస్థ విక్రయాల్లో, వాటాలో స్వల్ప మెరుగుదల కనిపించింది. ఇక మూడోస్థానాన్ని స్థానాన్ని మహీంద్రా అండ్ మహీంద్రా దక్కించుకుంది. థార్, స్కార్పియోకు డిమాండ్ రాగా.. 37,659 కార్లు విక్రయించి 12.58 శాతం వాటా సాధించింది. హ్యుందాయ్ మోటార్ ఇండియా ఈసారి మాత్రం ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. గత సంవత్సరం ఇదే సమయంలో 38,833 కార్లు అమ్మిన సంస్థ.. ఈ సెప్టెంబర్‌లో మాత్రం 35,812 యూనిట్ల అమ్మకాలకే పరిమితమైంది. దీంతో కంపెనీ మార్కెట్ షేర్ 13.72 శాతం నుంచి 11.96 శాతానికి పడిపోయింది. అలాగే కియా ఇండియా, టయోటా కిర్లోస్కర్ మోటార్స్ తమ మార్కెట్ వాటాను కోల్పోయాయి. దేశవ్యాప్తంగా ప్యాసింజర్ కార్ల మొత్తం అమ్మకాలు ఈ నెలలో 6 శాతం పెరిగి 2,99,369 యూనిట్లుగా నమోదయ్యాయి. ఇక ద్విచక్ర వాహనాల విభాగంలో హీరో మోటోకార్ప్ తన మార్కెట్ హోల్డింగ్‌ను 22.48 శాతం నుంచి 25.1 శాతానికి పెంచుకుంటూ ముందంజ వేసింది. మరోవైపు, హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా తన వాటాను 27.7 శాతం నుంచి 25.05 శాతానికి కోల్పోయింది. టీవీఎస్ మోటార్ సంస్థ మాత్రం మార్కెట్ వాటాలో పురోగతి సాధించింది. మొత్తం మీద టూవీలర్ అమ్మకాలు 6.5 శాతం వృద్ధి చెందినట్లుగా డేటా తెలిపింది.

## స్పోర్ట్స్

# విండీస్ పోరాటం సరిపోలే..
# క్లీన్‌స్వీప్ దిశగా టీమిండియా

సొంతగడ్డపై చెలరేగిపోతున్న భారత జట్టు సిరీస్ విజయానికి చేరువైంది. తొలి టెస్టులో ఇన్నింగ్స్ తేడాతో వెస్టిండీస్‌ను ఓడించిన టీమిండియా ఢిల్లీ టెస్టు (%ణవశ్రీప్రఱ ంవర్%)లోనూ ప్రత్యర్థిని హడలెత్తిస్తూ గెలుపుబాటలో పయనిస్తోంది. కుల్దీప్ యాదవ్, బుమ్రాల ధాటికి కుప్పకూలిన విండీస్ రెండో ఇన్నింగ్స్‌లో పోరాడినా స్వల్ప లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించగలిగింది. 120 పరుగుల ఛేదనలో యశస్వీ జైస్వాల్ (8) త్వరగానే ఔటైనా.. సాయిసుదర్శన్(30 నాటౌట్), కేఎల్ రాహుల్(25 నాటౌట్) మరో వికెట్ పడనీయలేదు.ఇరువురు అజేయంగా రన్స్ జోడించారు. దాంతో.. నాలుగో రోజు ఆట ముగిసే సరికి 63 రన్స్ చేసింది టీమిండియా. ఇంకా విజయానికి అవసరమైన 58 పరుగులను రేపు తొలి సెషన్‌లోనే కొట్టేసి సిరీస్ క్లీన్‌స్వీప్ చేయడం ఖాయం. సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో ఓటమితో 11 సిరీస్ విజయాల రికార్డును కోల్పోయిన భారత జట్టు మళ్లీ పూర్వవైభవం దిశగా సాగుతోంది. వెస్టిండీస్‌ను తొలి టెస్టులో ఇన్నింగ్స్ తేడాతో చిత్తుగా ఓడించిన టీమిండియా రెండో మ్యాచ్‌లోనూ అదే జోరు చూపించింది.



అయితే..తొలి ఇన్నింగ్స్‌తో పోల్చితే.. ఫాలోఆన్ తర్వాత విండీస్ బ్యాటర్ల ఆట కాస్త మెరుగుపడింది. టాపార్డర్‌లో జాన్ క్యాంప్‌బెల్(115), షాయ్ హోప్(105) శతకాలతో చెలరేగి విండీస్‌ను ఆదుకున్నారు. వీరిద్దరి అసమాన పోరాటంతో లంచ్ వరకూ పటిష్ట స్థితిలో ఉన్న విండీస్ ఆ తర్వాత కుదేలైందిది. కొత్త బంతి తీసుకున్న తర్వాత సిరాజ్(2-43), కుల్దీప్ యాదవ్(3-104) రెచ్చిపోగా.. టపటపా ఆరు వికెట్లు కోల్పోయింది. చివరి వికెట్ కూడా తీసేసి 300లోపే ఆలౌట్ చేయాలనుకున్న భారత బౌలర్లను జస్టిన్ గ్రీవ్స్ (50 నాటౌట్), జైడన్ సీల్స్ (32) విసిగించారు. వీరిద్దరూ 79 పరుగుల భాగస్వామ్యంతో జట్టు స్కోర్ 350 దాటించారు. టీ సెషన్ తర్వాత బుమ్రా(3-44) ఓవర్లో సీల్స్ ఔట్ కావడంతో 390 వద్ద విండీస్ ఇన్నింగ్స్ ముగిసింది.

**సాయి, రాహుల్ నింపాదిగా**

స్వల్ప ఛేదనలో ధనాధన్ ఆడాలనుకున్న యశస్వీ జైస్వాల్(8)ను ఔట్ చేసిన వారికన్ విండీస్ శిబిరంలో జోష్ తెచ్చాడు. కానీ, ఆ తర్వాత వచ్చిన సాయిసుదర్శన్ (30 నాటౌట్) సాయంతో కేఎల్ రాహుల్(25 నాటౌట్) స్కోర్‌బోర్డును నడిపించాడు. నింపాదిగా ఆడిన ఇద్దరూ మరో వికెట్ పడకుండా చూసుకునేందుకే ప్రాధాన్యం ఇవ్వడంతో బౌండరీలు తగ్గిపోయాయి. రోస్టన్ ఛేజ్ ఓవర్లో సాయి రెండు ఫోర్లతో స్కోర్ 50 దాటింది. ఇద్దరూ రిస్క్ తీసుకోకపోవడంతో నాలుగో రోజు ఆట ముగిసే సరికి టీమిండియా వికెట్ కోల్పోయి 63 రన్స్ చేసింది. ఇంకా విజయానికి అవసర మైన పరుగులు 58 మాత్రమే కావడంతో తొలి సెషన్‌లోనే శుభ్‌మన్ గిల్ సేన సిరీస్ అందుకోవడం ఖాయం.

### జట్టుకు ఎంపిక కాకపోతే బాధే మరి..
### వారిద్దరే నాకు స్ఫూర్తి: అభిమన్యు



**ఇంటర్నెట్ డెస్క్:** భారత జట్టులో ఆడాలనేది ప్రతి క్రికెటర్ కల. అందుకోసం దేశవాళీలో భారీగా పరుగులు చేస్తే అవకాశం వస్తుందనేది వారి ఆలోచన. కానీ, ఓ క్రికెటర్‌కు మాత్రం నిరీక్షణ తప్పడం లేదు. అతడేమన్నా సరైన ఆటతీరు ప్రదర్శించడం లేదా? అంటే అదేం కాదు. దేశవాళీలో అభిమన్యు ఈశ్వరన్ పేరు చెబితే ఠక్కున గుర్తుపడతారు. భారత్ జట్టుకూ సారథ్యం వహించిన అనుభవం ఉంది. అలాగని అతడిని జాతీయ జట్టులోకి తీసుకోవడం లేదా? అంటే అదీ కాదు. సిరీస్‌లకు ఎంపికైనా సరే తుది జట్టులో మాత్రం ఛాన్స్ రాలేదు. ఇప్పుడు ఆ అవకాశం కూడా లేకుండా పోయింది. స్వదేశంలో విండీస్‌తో టెస్టు సిరీస్‌కు ఎంపిక కాలేదు. ఇప్పటికే అభిమన్యు తండ్రి తీవ్ర అసహనం వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో అభిమన్యు తన ఆవేదనను వ్యక్తంచేశాడు. "కొన్నిసార్లు ఇలాంటి నిర్ణయాలు తీవ్రంగా బాధిస్తాయి. బాగా ఆడి.. కఠినంగా శ్రమించినా సరే కల నెరవేరకపోతే పరిస్థితి దారుణంగా ఉంటుంది. అయితే, మద్దతుగా నిలిచే కుటుంబం, స్నేహితులు, కోచ్ ఉండటం వల్ల ఆ బాధ నుంచి కోలుకోలుగుతున్నా. నన్ను ఎప్పటికప్పుడు ఉత్సాహపరుస్తూ ఉంటారు. అలా ఉండటం కూడా అదృష్టమే. రాబోయే రంజీ సీజన్ కోసం ఇప్పట్నుంచే సాధన మొదలుపెట్టా. నా చేతుల్లో ఏముందనే దానిపై దృష్టిపెట్టా. కష్టపడతా. ఎక్కువగా ప్రాక్టీస్ చేస్తా. నన్ను నేను మెరుగుపర్చుకొనేందుకు చూస్తా. ఈ సీజన్ కోసం కొత్త షాట్లను ఆడటంపై దృష్టిపెట్టా. అవేంటనేది ఇప్పుడే చెప్పలేను. తప్పకుండా నాతోపాటు మా జట్టుకు ప్రయోజనం చేకూరుతుందని భావిస్తున్నా. భారత జట్టుకు ఆడటం ఎప్పటికీ మోటివేషన్. అయితే, బెంగాల్ తరఫున ఆడుతున్నా సరే అలాగే గర్వపడతా" అని అభిమన్యు తెలిపాడు.

**అతడికి బిగ్ ఫ్యాన్‌ను..**

30 ఏళ్ల వయసులోనూ అవకాశాలు దక్కించుకున్న మైకెల్ హస్సీ, సూర్యకుమార్ యాదవ్ తనకు స్ఫూర్తి అని అభిమన్యు వ్యాఖ్యానించాడు. "నేను ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు మైకెల్ హస్సీకు పెద్ద ఫ్యాన్‌ను. అతడు ఆసీస్‌కు డెబ్యూ చేయకముందు దేశవాళీలో భారీగా పరుగులు చేశాడు. అతడి క్రికెట్ ప్రయాణం చూస్తే చాలు ఏదైనా సాధించవచ్చని తెలిసిపోతుంది. ఇక టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా 30 తర్వాతనే అరంగేట్రం చేశాడు. ఇప్పుడు జట్టును నడిపిస్తున్నాడు. మాలాంటి క్రికెటర్లకు వీరిద్దరూ మంచి ఉదాహరణలు. నేను కూడా అలా చేయగలనని మా మనసుకు చెబుతూ ఉంటా" అని అభిమన్యు వెల్లడించాడు. దేశవాళీలో అభిమన్యు 7,600కి పైగా పరుగులు చేశాడు. ఇందులో 27 సెంచరీలు, 29 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.


### రంజీ ట్రోఫీ కోసం బిహార్ జట్టు..
### యువ బ్యాట్స్‌మెన్స్ వైభవ్ సూర్యవంశీకి కీలక బాధ్యతలు!



ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్న ప్లేట్ లీగ్ సీజన్‌లో బిహార్ జట్టు తమ తొలి మ్యాచ్‌లో అరుణాచల్‌ప్రదేశ్‌ను ఢీకొట్టనున్నది. ఈ లీగ్‌కు బిహార్ క్రికెట్ అసోసియేషన్ జట్టును ప్రకటించింది. బుధవారం నుంచి ప్రారంభంకానున్న రాబోయే రంజీ ట్రోఫీ సీజన్‌లో తొలి రెండు మ్యాచులకు యువ బ్యాట్స్‌మెన్, 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీకి వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. సకిబుల్ గని కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. 15న మోయిన్-ఉల్-హక్ స్టేడియంలో జరిగే ప్లేట్ లీగ్ సీజన్‌లో బీహార్ తన తొలి మ్యాచ్‌లో అరుణాచల్ ప్రదేశ్‌తో తలపడనున్నది. అయితే, గత రంజీ ట్రోఫీ సీజన్‌లో ఒక్క విజయం కూడా నమోదు చేయకపోవడంతో బిహార్‌ను ప్లేట్ లీగ్ దశకు కుదించారు. సూర్యవంశీ 2023-24 సీజన్‌లో 12 సంవత్సరాల వయసులో రంజీ ట్రోఫీలో అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) కాంట్రాక్ట్ పొందిన అతి పిన్న వయస్కుడిగా (13 ఏళ్లు) నిలిచాడు. భారత అండర్-19 జట్టుతో ఇంగ్లండ్, ఆస్ట్రేలియాలో కూడా పర్యటించాడు. ఐపీఎల్ కోసం రాజస్థాన్ రాయల్స్ సూర్యవంశీని ఎంపిక చేసింది. గుజరాత్ టైటాన్స్‌పై టీ20లో సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడిగా (14) ఈ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. కేవలం 35 బంతుల్లో సెంచరీ సాధించాడు. ఇది ఐపీఎల్‌లో రెండో వేగవంతమైన సెంచరీ కూడా. వచ్చే ఏడాది ప్రారంభంలో జింబాబ్వే, నమీబియాలో జరగనున్న అండర్-19 ప్రపంచ కప్ కోసం భారత జట్టులో స్థానం కోసం సూర్యవంశీ పోటీ పడుతున్నాడు.

**రంజీ ట్రోఫీకి బిహార్ జట్టు :**

సకిబుల్ గని (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ (వైస్-కెప్టెన్), పియూష్ కుమార్ సింగ్, భాస్కర్ దూబే, అర్ణవ్ కిశోర్, ఆయుష్ లోహరుకా, బిపిన్ సౌరభ్, అమోద్ యాదవ్, నవాజ్ ఖాన్, సాకిబ్ హుస్సేన్, రాఘవేంద్ర ప్రతాప్ సింగ్, సచిన్ కుమార్ సింగ్, హిమాన్షు సింగ్, ఖలీద్ ఆలం, సచిన్ కుమార్.





## ఆ కంట్రోల్ ఎప్పుడూ వాళ్లకివ్వొద్దు.. సిద్దుజొన్నలగడ్డ స్టైల్‌లో తెలుసు కదా ట్రైలర్

సిద్దుజొన్నలగడ్డ నటిస్తున్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ తెలుసు కదా. నీరజ కోన డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో శ్రీనిధి శెట్టి, రాశీఖన్నాఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. ఈ మూవీ అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు. నువ్వేరోజైతే నీ ఆడదానికెళ్లి నీకన్నీళ్లు, నీ బాధ చూపిస్తావో.. ఆరోజు నువ్వే నీ జుట్టు తీసుకెళ్లి దాని చేతిలో పెట్టినోడివవుతవ్ బ్రదర్.. ఆ కంట్రోల్ ఎప్పుడూ వాళ్లకివ్వొద్దు.. పవర్ సెంటర్ ఎప్పుడూ ఇక్కడ మెయింటైన్ అవ్వాలి అంటూ సిద్దు స్టైల్‌లో సాగుతున్న డైలాగ్స్‌తో మొదలైంది ట్రైలర్. ఎవరిని ప్రేమించాలి.. ఎంత ప్రేమించాలి.. ఎలా ప్రేమించాలి అనేది మన కంట్రోల్‌లో ఉండాలి.. సిద్దు చెప్తున్న డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. నిన్న చూస్తే భయమేస్తుంది అని రాగ (శ్రీనిధి శెట్టి) అంటుంటే..భయపడు అయితే అంటున్నాడు సిద్దు (వరుణ్). నిన్ను చేసుకుంటే నా లైఫ్ బాగుంటుందని గ్యారంటీ ఇవ్వగలుగుతావా.. ? అంజలి (రాశీఖన్నా) అడుగుతుంటే నీకు గ్యారంటీ, వారంటీలు ఇవ్వడానికి నేనేం సేల్స్‌మెన్ కాదంటున్నాడు. సినిమా ట్రయాంగిల్ స్టోరీ నేపథ్యంలో సాగనున్నట్టు ట్రైలర్ హింట్ ఇచ్చేస్తుంది. ఈ చిత్రంలో వైవా హర్ష కీలక పాత్రలో నటిస్తుండగా.. నేషనల్ అవార్డు విన్నింగ్ ఎడిటర్ నవీన్ నూలి ఈ చిత్రానికి పనిచేస్తున్నాడు. ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నాడు. స్టైలిష్ట్‌గా పాపులర్ అయిన నీరజ కోన ఈ సినిమాతో దర్శకురాలిగా అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రెడీ అయింది.




## నక్సలైట్‌గా ఆనంద్‌దేవరకొండ.. Takshakudu లుక్ వైరల్



బేబి సినిమాతో సూపర్ హిట్టు కొట్టాడు ఆనంద్‌దేవరకొండ. ఆ తర్వాత వినోద్ అనంతోజ్ డైరెక్షన్‌లో నటించిన మిడిల్ క్లాస్ మెలోడీస్ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. వినోద్ అనంతోజ్, ఆనంద్ దేవరకొండ కాంబోలో మరో సినిమా రాబోతుంది. ఈ ఇద్దరూ ఈ సారి విభిన్న కథాంశంతో వస్తున్నట్టు తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్ చెబుతోంది. ఆనంద్ దేవరకొండ నటిస్తున్న నెట్‌ఫ్లిక్స్ ఒరిజినల్ Takshakudu. ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటిస్తూ టైటిల్, ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఇందులో ఆనంద్ దేవరకొండ నక్సలైట్‌గా కనిపించబోతున్నట్టు క్లారిటీ ఇచ్చేశారు మేకర్స్. వేటగాడి చరిత్రలో జింకలు దోషులు.. అనే క్యాప్షన్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీలో లాపతా లేడీస్ ఫేం నటాన్శి గోయెల్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రీమియర్ డేట్‌తోపాటు ఇతర వివరాలపై రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనుంది ఆనంద్ దేవరకొండ టీం. తిరుగుబాటు ప్రతీకార డ్రామా నేపథ్యంలో వచ్చే ఈ చిత్రంపై ఫస్ట్ లుక్‌తో అంచనాలు పెరిగిపోతున్నాయి.

## 'జగద్ధాత్రి' సీరియల్ హీరోయిన్‌కి పెళ్లి కళ.. ప్రియుడు ఎవరంటే?

తెలుగు సీరియల్ నటి గుడ్ న్యూస్ చెప్పేసింది. ఆమెనే 'జగద్ధాత్రి' సీరియల్ హీరోయిన్ దీప్తి మన్నె. పదిరోజుల క్రితం తన ప్రేమ విషయాన్ని బయటపెట్టిన ఈమె.. ఇప్పుడు ప్రియుడిని పరిచయం చేసింది. ఇద్దరు జంటగా, రొమాంటిక్‌గా దిగిన ఫొటోలని సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. తోటీ నటీనటులు ఈమెకు శుభాకాంక్షలు చెబుతున్నారు. ఇంతకీ దీప్తి ప్రియుడు ఎవరు? తెలుగులో సీరియల్స్ అనగానే కన్నడ నటులే గుర్తొస్తారు. అలాంటి వాళ్లలో దీప్తి మన్నె ఒకరు. బెంగళూరులో పుట్టిన ఈ బ్యూటీ తొలుత కన్నడలో సీరియల్స్, సినిమాలు చేసింది. తర్వాత తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది. గత కొన్నేళ్లలో 'రాధమ్మ కూతురు', 'జగద్ధాత్రి', 'పద్మావతి' తదితర సీరియల్స్ చేసింది. ఇక సెలవ్ అనే తెలుగు మూవీతో పాటు యెవన్, దేవదాస్ బ్రదర్స్, కర్త, హింగ్యాకే, నమ్మూర హైక్లు అనే కన్నడ చిత్రాల్లో నటించింది. ప్రస్తుతం తాను రోహన్‌తో ప్రేమలో ఉన్నానని దీప్తి.. ఇన్ స్టా వేదికగా బయటపెట్టింది. ఇతడికి ఇండస్ట్రీతో సంబంధం లేనట్లు తెలుస్తోంది. 'డియర్ రోహన్. నీ కోసమే ఇన్నాళ్లుగా నేను ఎదురుచూస్తున్నాను. నాకు దక్కిన మరపురాని బహుమతి నువ్వు. నన్ను కోరుకున్నందుకు థ్యాంక్యూ. ఐ లవ్ యూ' అని ప్రియుడి గురించి దీప్తి చెప్పుకొచ్చింది. ప్రస్తుతానికైతే పరిచయం చేసింది. త్వరలో నిశ్చితార్థం, పెళ్లి ఉండొచ్చని తెలుస్తోంది. బహుశా ఈ ఏడాది పూర్తయ్యేలోపు శుభకార్యాలు చేస్తారేమో!



## 'కె. ర్యాంప్' సినిమాతో రీఎంట్రీ ఇస్తున్న ఒకప్పటి హీరోయిన్

టాలీవుడ్‌లో ఒకప్పుడు స్టార్ హీరోయిన్స్‌గా గుర్తింపు పొందిన వారు ఇప్పుడు మళ్లీ రీఎంట్రీ ఇస్తున్నారు. ఈ క్రమంలోనే జెనీలియా, భూమిక, అన్షు, లయ, రంభ, మీనా, విజయశాంతి,సంగీత వంటి హీరోయిన్లు రీఎంట్రీ ఇచ్చారు. వీరిలో కొంతమంది మెప్పించారు కూడా. అయితే, తాజాగా ముంబై బ్యూటీ కామ్న జెత్మలానీ టాలీవుడ్‌లోకి మరో ఛాన్స్ కోసం వచ్చేసింది. కిరణ్ అబ్బవరం సినిమా కె.ర్యాంప్‌తో ప్రేక్షకులను పలకరించనుంది. 2005లో తెలుగులో వచ్చిన ప్రేమికులు సినిమా ద్వారా ఆమె సినీరంగ ప్రవేశం చేసింది. తన మూడో చిత్రమైన రణంతో బాగా పాపులర్ అయింది. అయితే, ఆ తర్వాత కింగ్, సైనికుడు వంటి సినిమాల్లో కనిపించినా పెద్దగా ప్రభావం చూపించలేదు. 2013లో చివరిగా శ్రీ జగద్గురు ఆది శంకర మూవీలో మాత్రమే కనిపించింది. సుమారు 12 ఏళ్ల తర్వాత మళ్లీ తెలుగు వెండితెరపైకి కామ్నా జెత్మలానీ రానుంది. కామ్నా జత్మలానీ 2014, ఆగస్టు 11న బెంగళూరుకు చెందిన పారిశ్రామికవేత్త సూరజ్ నాగ్ పాల్‌ను వివాహం చేసుకుంది. సినిమా ఛాన్సుల కోసం ఈ విషయాన్ని కూడా ఆమె కొంత కాలం దాచింది. అయినప్పటికీ అవకాశాలు మాత్రం రాలేదు. ఇన్నేళ్ల తర్వాత ఆమె కె.ర్యాంప్‌తో వస్తుంది. అయితే, ఎంతమాత్రం విజయం సాధిస్తుందో చూడాల్సి ఉంది. రీసెంట్‌గా జూనియర్ సినిమాతో జెనీలియా మెప్పించింది. కానీ, తమ్ముడు సినిమాలో లయ పాత్ర అంతగా క్లిక్ కాలేదని చెప్పాలి. మరోవైపు సంగీత మాత్రం రీఎంట్రీలో చాలా సినిమాలతో అదరగొట్టేస్తుంది. అయితే.., భూమిక, మీరా జాస్మిన్, సదా వంటి స్టార్స్ ఇప్పటికే గట్టిపోటీ ఇచ్చేందుకు రేసులో ఉన్నారు.

## దీపిక అడిగితే ఇవ్వాల్సిందే.. మేమూ మనుషులమే!



మిగతా ఇండస్ట్రీల మాదిరిగా సినీ పరిశ్రమ ఓ పద్ధతి ప్రకారం లేదు. ఇక్కడ పనిగంటలు కరెక్ట్‌గా ఉండవు. అన్నిచోట్లా ఉన్నట్లుగానే ఇక్కడ కూడా ఎనిమిది గంటలు పనిచేసే విధానాన్ని అనుసరించాలని బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె కొంతకాలంగా డిమాండ్ చేస్తోంది. చిన్న, మధ్యతరహా సినిమాలకు ఈ డిమాండ్లు సెట్ అవుతాయేమో కానీ భారీ బడ్జెట్ చిత్రాలకు వీటిని ఫాలో అవడం కష్టం! ఈ కారణం వల్లే స్పిరిట్, కల్కి 2898 ఏడీ వంటి సినిమాలు దీపిక చేజారిపోయాయి. దీపిక డిమాండ్ గురించి తాజాగా అర్జున్ రెడ్డి హీరోయిన్ షాలిని పాండే స్పందించింది. ఆమె మాట్లాడుతూ.. నాకు దీపికా పదుకొణె అంటే చాలా ఇష్టం. స్కూల్‌లో చదువుకునే రోజుల నుంచి తనను చూస్తున్నాను. ఆమె జర్నీని ఫాలో అయ్యాను. తనొక గొప్ప యాక్టర్. తనకు ఏది అవసరమో దాని గురించి నిర్భయంగా మాట్లాడుతుంది. మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమని నొక్కి చెప్పింది. తనవల్లే మేమందరం మానసిక ఆరోగ్యం గురించి ఓపెన్‌గా మాట్లాడగలుగుతున్నాం. తను కోరుకున్నది తనకు దక్కాల్సిందేనని నా అభిప్రాయం అని చెప్పుకొచ్చింది. అటు కొంకణ సేన్ శర్మ మాట్లాడుతూ.. మేమేం సర్జరీ చేసే డాక్టర్స్ కాదు కదా.. మేమూ మనుషులమే! మాకూ చిన్నపాటి బ్రేక్స్ కావాలి అని పేర్కొంది. షాలిని పాండే తొలి చిత్రం అర్జున్ రెడ్డితో బాగా పాపులర్ అయింది. తమిళ, హిందీ భాషల్లో సినిమాలు చేసింది. డబ్బా కార్టెల్ అనే వెబ్ సిరీస్‌లోనూ తళుక్కుమని మెరిసింది. ధనుష్ ఇడ్లీ కొట్టు మూవీలో కీలక పాత్ర పోషించింది. ఈ మూవీ అక్టోబర్ 1న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ప్రస్తుతం బాలీవుడ్‌లో ఓ సినిమా చేస్తోంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.